www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 353 | ఆదివారం | 25 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

మీ జీవితం మీ ఆలోచనల ప్రతి బింబం. ప్రతి క్షణం, ప్రతి నిమి షం, అంటే రోజంతా, మన మన స్సులో స్పృహతో గానీ, స్పృహ లేకుండా గానీ ఉద్భవించే ఆలో చనలే మన జీవితాలను తీర్చి దిద్దుతాయి.మంచి ఆలోచనలు, మంచి జీవితం, చెడు ఆలోచన లు, చెడు జీవితం.మీ ఆలోచ నలను, కోరికలను విశాలం చేసు కోండి. ఉ త్తమమైనదాన్ని సాధిం చాలనే తపన కలిగి ఉ ండండి - అంతకంటే తక్కువ దేనికీ రాజీ పడకండి. అప్పుడు, మీలో దైవ ప్రేమ ఉద్భవిస్తుంది మరియు జీవితం విశాలమవుతుంది. "మ నస్సు అన్ని ద్వంద్వాల నుండి వి ముక్తమైనప్పుడే, జ్ఞానజ్యోతి మ నలో ఉద్భవించగలదు."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ





రక్షణ రంగంలో తెలంగాణ సురక్షితం

రక్షణ పెట్టుబడులు రెండింతలు చేయండి

ప్రభుత్వం నుంచి ఏం కావాలన్నా ఇస్తా

త్వరలో రక్షణ, ఏరోస్పేస్ 2.0 పాలసీ

జీడీపీలో తెలంగాణ వాటా డబుల్ కావాలి

అందుకు రక్షణ పెట్టుబడులే కీలకం

ఎగుమతుల్లో దేశం నంబర్ 1 కావాలి

అందులో తెలంగాణ ముందుండాలి

ఆయుధ బలంతోనే దేశానికి శాంతి

రక్షణ ఎక్స్‌పోలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



ప్రజా దీవెన, హైదరాబాద్ : ఆయుధ ఎగుమతులు, రక్షణ రంగంలో భారతదేశాన్ని అగ్రగామిగా చూడాలనేది తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారాలని చెప్పారు. యుద్ధానికి అవరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయి దేశం ఎదగాలన్నారు. శనివారం రాత్రి తాజ్ ఫలక్‌నుమా ప్యాలట్‌సలో జరిగిన 'రక్ష ఎక్స్‌పో-2026' ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం కీలకోపన్యాసం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రక్షణ పెట్టుబడుల కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పరిశ్రమల

మిగతా 2 లో

జూన్ నాటికి కాళేశ్వరం పునరుద్ధరణ సంపూర్ణం



వాటి నిర్మాణానికి వాడినంత

కాంక్రీట్ మరమ్మతులకూ వాడాలి

స్టిల్లింగ్ బేసిన్ విస్తరించాలి..

ఎగువన, దిగువన డయాఫ్రం వాల్స్ కట్టాలి

నీటిపారుదల శాఖ సలహాదారు

కల్నల్ పరీక్షిత్ మెహ్రా వెల్లడి

వివరాలు 2 లో

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను 2027 జూన్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు నీటిపారుదల శాఖ సలహాదారు కల్నల్ పరీక్షిత్ మెహ్రా తెలిపారు. బ్యారేజీల పునరుద్ధరణకుప్రాథమిక డిజైన్లను సిద్ధం చేశామని, వాటికి కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)లోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. తుది డిజైన్లకు ఆమోదం లభించగానే పనుల అంచనాలు సిద్ధం చేస్తామని తెలిపారు.

బుర్ర లేకనే బిఆర్ఎస్ బురదజల్లుతోంది

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై వారివి మతిలేని విమర్శలు: ఉత్తమ్



ఎల్‌నినోపై ఎత్తిపొడుపులొద్దు

ప్రజలకు అండగా ఉండాలి

ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు

రాష్ట్రంలో 20,018 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ డిమాండ్

నీటిని పొదుపుగా వాడండి..

భూగర్భ జలాలు లేని చోట్ల వ్యవసాయ మోటార్లు ఆన్ చేయొద్దు

ఖమ్మం జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం

సూపర్ ఎల్నినో ప్రభావంతో ప్రకృతి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాదు.. ప్రజలకు అండగా నిలవడమే రాజకీయ పార్టీల బాధ్యత కావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు చప్పట్లు కొట్టడం, గంటలు మోగించడం, దీపాలు వెలిగించడం ద్వారా ప్రభుత్వాలకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు.

03

పనిచేయనోళ్లకు పదవులవసరమా

రాష్ట్ర బీజేపీ నాయకులకు సునీల్ బన్సల్ అట్టిమేటం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు.. బీజేపీ నిర్ణయం

1న హైదరాబాద్‌లో పాదయాత్ర.. 3న కరీంనగర్‌లో సభ



03

హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లివ్వకుంటే
సీఎం ఇంటిని ముట్టడిస్తాం
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్
కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

ప్రజా దీవెన, భూపాలపల్లి : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు నీళ్లు ఇవ్వాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్‌హౌస్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి బీఆర్ఎస్ ప్రతినిధి బృందం శనివారం సందర్శించింది. ఈ బృందంలో ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి, సీ. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి ఉన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దకు వెళ్లేందుకు వీరు ప్రయత్నించగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంవతో కొద్దిసేపు పోలీసులతో వాగ్వాదం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నేతలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందగౌడ్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం ఉందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రిటైర్డ్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు చెబుతున్నా.. సీఎం అనాలోచిత నిర్ణయాలు, అవగాహన రాహిత్యం వల్ల హైదరాబాద్ ప్రజలు నీళ్ల కోసం ట్యాంకర్లపై ఆధారపడుతూ తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి వెంటనే నీటిని ఎత్తిపోసి, జలాశయాలను నింపి హైదరాబాద్ దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గచ్చిబౌలిలో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్
ఎస్సీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం: మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ఔత్సాహిక ఎస్సీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు గచ్చిబౌలిలో ప్రత్యేకంగా కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఏర్పా టు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్‌లో సుమారు వేయి మందికి ఉపాధి కల్పించేలా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పర్యావరణహిత చర్మశుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం సచివాలయంలో తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధికి, ఆర్టిజన్లను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎస్సీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. అంతర్జాతీయ హంగులతో గచ్చిబౌలిలో హబ్ అండ్ స్పోక్ విధానంలో మూడున్నర ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న సీఎఫ్‌సీ ద్వారా రాష్ట్రంలోని ఆర్టిజన్ల ఉత్పత్తులకు అదనపు విలువను జోడిస్తామన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఆర్మూర్‌లో మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో జెన్ జీదే కీలకపాత్ర

'భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో జెన్ జీ అత్యంత కీలకమైన పాత్రను పోషించనుంది. ఒక సమస్యకు జెన్ జీ ఓ పరిష్కారం కనుగొన్నారంటే అది ఖచ్చితంగా ఓ విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతుంది. మీకు వచ్చిన వినూత్నమైన ఆలోచనలతో నూతన పరిష్కారాలను కనుగొనడానికి ప్రయోగాలు చేయండి' అని శ్రీధర్ బాబు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో 'డెవ్ ఫెస్ట్ 2026'ను నిర్వహించారు. దాదాపు 3,500 మంది ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, ఔత్సాహికులు పాల్గొన్నారు. శ్రీధర్‌బాబు డిజిటల్ రూపాన్ని (ఏఐ అవతార్) ఆవిష్కరించారు. తెలంగాణ ఏఐ మంత్రి పేరుతో ఈ డిజిటల్ రూపాన్ని తొలిసారిగా వేదికపై టెన్సెర్ట్ అనే కంపెనీ ప్రదర్శించింది. కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే ఈ ఏఐ అవతార్ తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రశ్నలకు సమాధానాలిచ్చింది.

న్యాయవాదుల సంక్షేమానికి ప్రాధాన్యం
ఇప్పటికే వారికి రక్షణ చట్టం తెచ్చాం: మహేశ్ కుమార్
న్యాయవాదులకు నామినేటెడ్ పోస్టులు: మంత్రి పొన్నం

ప్రజా దీవెన, హైదరాబాద్ : న్యాయవాదులకు స్టైఫండ్ పెంపుతో పాటు వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, వారి సమస్యలపై వచ్చే నవంబరులో సీఎం రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా చర్చించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకట్ స్వామి, ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన న్యాయవాదులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. న్యాయవాదులకు వర్తించే హెల్త్ ఇన్సూరెన్స్ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ప్రమాద బీమా వర్తింపజేస్తామని ప్రకటించారు. కోర్టుల్లో జీపీ, ఏజీపీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, స్టాండింగ్ కౌన్సిల్ పోస్టుల భర్తీపై సీఎం కసరత్తు చేస్తున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ.. లీగల్ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 31 లాయర్స్ సెంటర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన న్యాయవాదులకు ప్రభుత్వ లీగల్‌పోస్టుల భర్తీలో ప్రాధాన్యత దక్కేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతుపై గజ్వేల్ ఎస్సై దాడి ?
ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవ
ఎస్సై కొట్టడంతో రవి అనే రైతుకు గాయం, రక్తస్రావం

గజ్వేల్, అక్టోబరు 24 : ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో అన్నదమ్ముల మధ్య రేగిన గొడవ పోలీసుస్టేషన్‌కు చేరగా.. రైతులైన ఆ అన్నదమ్ముల్లో ఒకరిపై ఎస్సై చేయిచేసుకోవడం తీవ్ర వివాదాస్పదమైంది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లికి చెందిన బీమారి రవి అనే రైతుకు ఆయన అన్నదమ్ములకు మధ్య ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో గొడవ జరిగింది. ఈ విషయం శుక్రవారం రాత్రి గజ్వేల్ పోలీ స్‌స్టేషన్‌కు చేరింది. దీంతో ఎస్సై మల్లారెడ్డి.. రవి, ఆయన అన్నదమ్ములను స్టేషన్‌కి పిలిచి మాట్లాడారు. ఈ క్రమంలో రవి కొంత ఆవేశంగా మాట్లాడగా.. కోపోద్రిక్తుడైన ఎస్సై.. రవి చెంపపై కొట్టారు. ఆ దెబ్బకు రవి తల గొడకు తగిలి తల నుంచి రక్తస్రావమైంది. ఈ విషయం తెలిసి గిరిపిల్లికి చెందిన కొందరు గజ్వేల్ పీఎస్‌కు వచ్చి ఆందోళనకు దిగారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్‌హెచ్ఓ, ఏసీపీలు గాయపడ్డ రవిని ఆస్పత్రికి తరలించారు. ఎస్సై మల్లారెడ్డిని సీపీఆర్ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సిద్దిపేట సీపీ రేష్మిపెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు.

రక్షణ రంగంలో తెలంగాణ సురక్షితం

మొదటి పేజీ తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు, కార్మిక మంత్రి జి.వివేక్, మాజీ ఎయిర్‌చీఫ్ మార్షల్ వివేక్ రామ్‌చౌదరి, 90 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆయుధాలు యుద్ధం కోసమే కాకుండా శాంతిని కాపాడేందుకు అవసరమని చె ప్పారు. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి ఆయుధాలతోనే లభిస్తుందన్నారు. రక్షణ ఉత్పత్తుల్లో స్వయంస్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సాకారం చేయడానికి తెలంగాణ ఇప్పటికే తనవంతు కృషి చేస్తోందని చెప్పారు. దీన్ని పారిశ్రామికరంగం అందిపుచ్చుకోవాలని సూ చించారు. రక్షణ రంగంతో పాటు స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృతిమ మేధ, డ్రోన్ టెక్నాలజీ వంటి అనుబంధ రంగాల్లో ఈ సమావేశానికి హాజరైన వారంతా కృషి చేసి, భారత్ లక్ష్యాన్ని సాకారం చేయాలని కోరారు. తెలంగాణలో రక్షణ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వేసుకున్న ప్రణాళికలను రెట్టింపు చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సహకరించడంతో పాటు వారు వేసుకున్న లాభాల అంచనాలను కూడా రెట్టింపు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అడగాలని, సహకరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి గురించి తనకు స్పష్టమైన దార్శనికత ఉందన్నారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. అందుకే, తెలంగాణ రైజింగ్ విజన్-2047 పత్రాన్ని విడుదల చేశామని చెప్పారు. దేశ జనాభాలో ప్రస్తు తం తెలంగాణ వాటా 2.5శాతమని, జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతమని వెల్లడించారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. తమ జీడీపీ లక్ష్యాలను చేరుకోవడంలో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్, వాటి అనుబంధ రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒరిజనల్ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్(ఓఈఎం), సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఒకే వేదికపై కలుసుకోవడానికి రక్ష ఎక్స్‌పో కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల ప్రతినిధులు, ఉన్నత స్థాయి రక్షణ దళాల అధికారులు, భద్రతారంగ అధికారులు, నిపుణులు, సరికొత్త సాంకేతిక పరిజాజనాన్ని తీసుకురావాలని ఆశించారు.

రాష్ట్రంలో పాలసీ పెరాలిసిస్ లేదు

రాజకీయంగా, సైద్ధాంతికంగా రాష్ట్రంలోని పార్టీల మధ్య భేదాభిప్రాయాలున్నా పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని



ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా రు. 1994 నుంచి ఇప్పటివరకు మూడు దశాబ్దాల కాలంలో మూడు పార్టీల ప్రభుత్వాలు వచ్చినా రాష్ట్రంలో అత్యుత్తమ విధానాలనే ప్రభుత్వాలు అమలుచేస్తూ వచ్చాయని చెప్పారు. పెట్టుబడులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అన్వయం చేసుకొని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం రక్షణ 2.0 పాలసీని, ఏరోస్పేస్ పాలసీని ప్రకటించబో తోందని చెప్పారు. దేశంలో హైదరాబాద్ అత్యంత వ్యూహాత్మక నగరమని, పరిశోధన రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ 108 దేశాల భాగస్వామ్యంతో హైదరా బాద్‌లో అందాల పోటీలు నిర్వహించామని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇక్కడే లో ఫ్రీక్వెన్సీ రాడార్ కేంద్రం ఏర్పాటవుతోందని చెప్పారు. హైదరాబాద్ అత్యంత సురక్షిత మైన నగరమని, భారత సైన్యానికి, వైమానిక దళాలకు వ్యూహాత్మకంగా ముఖ్యమైన నగరం అని ప్రస్తావించారు. డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్, బీడీఎల్, మిధాని, టాటా, ఎయిర్‌బస్, సాఫ్రాన్, స్కైరూట్, లాక్‌హీడ్ మార్టిన్, భారత్ ఫోర్జ్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు మన మధ్య ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రాష్ట్రంలో సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల వారు అప్రెంటీస్‌షిప్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రక్షణ, ఏరోస్పేస్ రంగ పరిశ్రమలు పెట్టుబడులు పెట్టడానికి అనుకూలంగా ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారు. 2023-24లో రక్షణ రంగ, ఏరోస్పేస్ ఉత్పత్తుల ఎగుమతులు రూ.15,900 కోట్లుగా ఉంటే... 2025-26లో రూ.32,850 కోట్లకు చేరాయని చెప్పారు. పెట్టుబడులకు అనుకూల వాతావర ణం రాష్ట్రంలో 40-50 ఏళ్లుగా ఉందని శ్రీధర్‌బాబు గుర్తు చేశారు. ఫార్మా, లైఫ్ సెన్సెస్ రంగాలు 70 దశకం లో ప్రారంభమయ్యాయని చెప్పారు. స్కిల్ యూని వర్సిటీలో డిఫెన్స్, ఏరోస్పేస్, నిర్మాణ రంగం సహా 33 విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రూ.2400 కోట్లతో ఐటీఐలను అ2ధునికీకరిస్తున్నామని చెప్పారు. వచ్చే 20 ఏళ్ల కాలానికి అవసరమైన మౌలిక సదుపా యాలను సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కనెక్ట్ చేస్తూ రీజినల్ రింగురోడ్డును నిర్మించనున్నామన్నారు. భారత్ రక్షణ, ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు తెలిపారు. 30 శాతం రక్షణ, ఏరోస్పేస్ రంగ పరిశ్రమలు తెలంగాణలోనే ఉన్నాయని చెప్పారు. డీఆర్‌డీఎల్, డీఆర్‌డీవోతో పాటు 2014లో 200 యూనిట్లు ఉంటే ప్రస్తుతం 2 వేల యూనిట్లు చేరాయని వివరించారు. చంద్రయాన్, మంగళ్‌యాన్‌లకు ఉపకరణాలను హైదరాబాదే అందించిందని ఆయన వెల్లడించారు.

మహారాష్ట్రతో రేపే మంతనాలు
ముంబైలో ఫడణవీస్‌తో సీఎం రేవంత్ భేటీ..
వెంట నీటి పారుదల మంత్రి ఉత్తమ్
152 మీటర్ల ఎత్తుకు సమ్మతి కోరనున్న తెలంగాణ
150 మీటర్లకయినా ఒప్పించాలని యోచన

ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రాణహితపై 152 మీటర్ల ఎత్తుతో తలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సమ్మతి కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మహారాష్ట్ర వెళుతున్నారు. ఆదివారం రాత్రి ముంబై చేరుకుంటారు. సోమవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో భేటీ కానున్నారు. సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. ఈ నెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని ఫడ్నవీస్ సూచనప్రాయంగా తెలియజేశారని ముఖ్యమంత్రి రేవంత్ ఇటీవల వెల్లడించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి వీలుగా సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోదీతో పాటు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌లను ముఖ్యమంత్రి పలుమార్లు నేరుగా కలిసి విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రికి ఇదే విషయమై పలు లేఖలు రాశారు. ఇటీవలే ప్రధాని కార్యాలయం సీఎం విజ్ఞప్తికి స్పందించి కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర అధికారులతో సమావేశం కూడా నిర్వహించింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించి, 76.650 కిలోమీటర్ల మేర గ్రావిటీతో 80 టీఎంసీల జలాలను తరలించడం వల్ల ఏటా రూ.383.50 కోట్ల కరెంట్ బిల్లుల భారం తప్పుతుందని ప్రభుత్వం ఇప్పటికే లెక్క కట్టింది.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం వల్ల 76.65 కిలోమీటర్ల మేర గ్రావిటీతో తరలించి, మరో 20.90 కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వి నీటిని వదిలితే 8.25 కిలోమీటర్లు గ్రావిటీతో నీళ్లు వెళ్లి సుందిళ్ల బ్యారేజీలో చేరతాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించనున్నారు. తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద వార్ధా నదిపై ఒకటి, వెన్‌గంగాపై మరోటిబ్యారేజీ ఒకే కాంప్లెక్స్‌గా కడతారు. లంభాకారంలో బ్యారేజీ నిర్మాణం ఉండనుంది. 152 మీటర్ల ఎత్తుతో ప్రతిపాదనలు సిద్ధం చేసినా మహారాష్ట్ర గట్టి పట్టు పడితే 150 మీటర్లతో అయినా సమ్మతి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉంది.

గ్రామాల ముంపు లేకుండా నిర్మాణం

తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో కట్టినా, లేక 152 మీటర్ల ఎత్తుతో నిర్మించినా గ్రామాలు ముంపునకు గురి కావని రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు వేస్తోంది. 150 మీటర్ల ఎత్తుతో అయితే 413 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, చాప్రాల ఎకో సెన్సిటివిటీ జోన్(మహారాష్ట్ర)లో 382 హెక్టార్ల మేర ముంపునకు గురవుతుందని, తెలంగాణలో 450 హెక్టార్లు మహారాష్ట్రలో 1,256 హెక్టార్లు కలుపుకొని నదీ గర్భం 1,706 హెక్టార్లు ముంపునకు గురవుతుందని వివరిస్తారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే 1174 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని, తెలంగాణలో 556 హెక్టార్లు, మహారాష్ట్రలో 1,600 హెక్టార్లు కలిపి 2,156 హెక్టార్ల నదీ గర్భం ముంపునకు గురవుతుందని, 545 హెక్టార్ల చాప్రాల ఎకో సెన్సిటివిటీ జోన్ ముంపునకు గురవుతుందని గుర్తించారు.

1975లో తెరమీదికి ప్రాణహిత

1975 అక్టోబరు 6న ఏపీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్‌బీ చవాన్‌తో ప్రాణహిత ప్రాజెక్టుపై ఒక అంగీకారానికి వచ్చారు. రెండు రాష్ట్రాలు కలిసి ప్రాణహితపై బ్యారేజీలు కట్టుకోవాలని 1978 ఆగస్టు 7న ఒప్పందం జరిగింది. 2010 ఏప్రిల్ 16వ తేదీన కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) సూత్రప్రాయంగా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సమ్మతి తెలిపింది. 2010 అక్టోబరు 8వ తేదీన 152 మీటర్ల ఎత్తుతో 160 టీఎంసీల జలాలను తరలించేలా డీపీఆర్‌ను కేంద్ర జల సంఘానికి సమర్పించారు. 2012 మే 5న అంతరాష్ట్ర ఒప్పందం కూడా కుదిరింది. 2013 మే 7వ తేదీన ఇరు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు బ్యారేజీ ప్రదేశాన్ని సందర్శించారు. 2024 నవంబరులో కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్) నమూనా అధ్యయనాలు చేసి, 2014, 2015లో నివేదికలు సమర్పించింది. ఇక 2016 ఆగస్టు 23వ తేదీన 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం కోసం మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య ఒప్పందం కూడా కుదిరింది. ఇవన్నీ మహా సీఎంకు నివేదించి 150 మీటర్ల ఎత్తుతో అయినా సమ్మతి పొందాలని సీఎం భావిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను త్వరితగతిన రాబట్టండి: సీఎస్

ప్రజా దీవెన, హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను త్వరితగతిన రాబట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. సీఎస్ఎస్ నిధులపై ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రా మీణాభివృద్ధి, విద్య, సంక్షేమం, హోం, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణం, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, రవాణా, పశు సంవర్ధక శాఖలు నిధుల వివరాలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ నిధులను త్వరితగతిన రాబట్టే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

'పీఎం రాహత్'లో ఆస్పత్రులను నమోదు చేయించండి

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్సలు, ఆర్థిక సహాయాన్ని అందించే 'పీఎం రాహత్' పథకంలో రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రులను నమోదు చేయించాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. 'పీఎం రాహత్' పథకంపై ఆయన సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రోడ్డు ప్రమాద బాధితులను 'గోల్డెన్ అవర్'లో సమీపంలోని ఆస్పత్రికి చేర్చితే పథకం కింద రూ.లక్షన్నర విలువైన చికిత్సలు అందిస్తారన్నారు. రాష్ట్ర ఆరోగ్యశ్రీ పథకంలో వెయ్యికి పైగా ఆస్పత్రులు నమోదు కాగా 'పీఎం రాహత్'లో కేవలం 469 ఆస్పత్రులు మాత్రమే ఎన్‌రోల్ అయ్యాయన్నారు.

ఉపాధి హామీలో ఏఐ వెరిఫికేషన్

కూలీల హాజరు నమోదుకు కొత్త ఫీచర్లు

న్యూఢిల్లీ : గ్రామీణ ఉపాధి హామీ పథకం(వీబీ జీ రామ్‌జీ) పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఏఐ ఆధారిత వెరిఫికేషన్‌గా అప్‌గ్రేడ్ చేయనున్నారు. కూలీల హాజరు నమోదులో అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే దీనిని ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. వాస్తవానికి ఈ ఏడాది మార్చిలోనే ఉపాధి హామీ పనుల్లో ముఖ నిర్ధారణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రవేశపెట్టినప్పటికీ.. కూలీల నకిలీ హాజరు అలాగే కొనసాగుతున్నట్లు గుర్తించారు. కూలీల ప్రత్యక్ష ముఖానికి బదులుగా వారి ఫొటోను ఫొటో తీయడం లాంటివి చోటుచేసుకుంటున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత వెరిఫికేషన్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడించారు. బతికి ఉన్న మనిషి కెమెరా ముందుకు వస్తేనే హాజరు నమోదయ్యేలా దీనిని రూపొందించినట్లు తెలిపారు. ఎక్కడైనా నకిలీ హాజరు నమోదు వంటి తప్పులు జరిగినట్లు గుర్తిస్తే.. వాటిని సరి చేసేదాకా ఆ పనికి సంబంధించిన నిధుల బదిలీ(ఎఫ్‌టీవో) ఆటోమేటిక్‌గా నిలిచిపోతుందన్నారు. అయితే మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని పని ప్రదేశాల్లో మాత్రం ఆఫ్‌లైన్‌లోనే హాజరు నమోదు కొనసాగుతుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులు వంటి వారి విషయంలో, సాంకేతిక సమస్య ఎదురైన సందర్భంలో ఏఐ ఆధారిత నమోదు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా, డిజిటల్ వ్యవసాయ రంగంలో భారత్ కీలక మైలురాయిని చేరుకుందని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. నిర్దేశిత గడువు కంటే ముందే దేశవ్యాప్తంగా 11 కోట్ల మంది రైతులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కార్డులు(ఫార్మర్ ఐడీ) ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2027 మార్చి 31 నాటికి 11 కోట్ల ఫార్మర్ ఐడీ కార్డుల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా.. గడువు కంటే ఐదు నెలల ముందే విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

చిన్మయానంద ఏఐ రూపంతో ప్రధాని మోదీ సంభాషణ

న్యూఢిల్లీ : చిన్మయ మిషన్ 75 ఏళ్ల ఆధ్యాత్మిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళన్ నిర్వహిస్తున్నారు. మూడు రోజులు పాటు సాగే ఈ సదస్సును ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్మయ మిషన్ వ్యవస్థాపకులు స్వామి చిన్మయానంద ఏఐ ఆధారిత త్రిడీ హోలో గ్రాఫిక్ రూపంతో మోదీ సంభాషించారు. స్వామి చిన్మయానందను గుజరాత్‌లోని వడోదరలో ప్రధాని మోదీ 1993లో స్వయంగా కలిశారు. ఆ తర్వాత కొంతకాలానికి చిన్మయానంద మరణించారు. శుక్రవారం నాటి సంభాషణలో మోదీ ఆ సమావేశాన్ని గుర్తు చేసుకోగా.. మాట కలిపిన చిన్మయానంద నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దీంతో ప్రధాని మోదీ తోపాటు సభికుల అందరూ ఆశ్చర్యపోయారు. 1993లో తాను కలిసిన వ్యక్తి ఈ రోజు ప్రధానిగా దేశానికి సేవలందించడం ఆనందం ఉందన్న స్వామి చిన్మయానంద.. "నరేందర్.. దేశం మీకు అండగా ఉంది" అంటూ ఆశీర్వదించారు.

అశోక్‌సేన్‌కు 'ఆస్కార్ క్లైయిన్' అవార్డు

న్యూఢిల్లీ: భారత భౌతిక శాస్త్రవేత్త అశోక్ సేన్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. భౌతిక శాస్త్రంలో విశేష పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలకు అందించే ప్రతిష్టాత్మక 'ఆస్కార్ క్లైయిన్ మెడల్' పురస్కారం 2026 సంవత్సరానికి గానూ ఆయన్ను వరించింది. ఈ అవార్డు పొందిన తొలి భారతీయ శాస్త్రవేత్తగా అశోక్‌సేన్ నిలిచారు. ప్రస్తుతం ఆయన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెండల్ రిసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో భాగమైన బెంగళూరులోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ థీరియాటికల్ సైన్సెస్ (ఐసీటీఎస్)లో ఐసీటీఎస్-ఇన్ఫోసిస్ మాధవ వైర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అశోక్ సేన్ ఆధునిక సైద్ధాంతిక భౌతిక శాస్త్రంలో కీలకమైన పరిశోధనలు చేశారు. ఆధునిక స్ట్రింగ్ సిద్ధాంత రూపకర్తగా పేరుపొందారు. పదార్థంలోని ప్రాథమిక అంశాలు బిందు కణాల రూపంలో కాకుండా, అతి సూక్ష్మమైన ఏక మితి (వన్ డైమెన్షనల్), దారం (స్ట్రింగ్) వంటి నిర్మాణాలుగా ఉంటాయని ఈ థియరీ చెబుతోంది. స్వీడిష్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త ఆస్కార్ క్లైయిన్ పేరుతో ఈ అవార్డును 1988లో ప్రారంభించారు. స్వీడన్‌లోని స్టాక్‌హోం యూనివర్సిటీ, రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ భౌతిక శాస్త్ర నోబెల్ కమిటీ సంయుక్తంగా ప్రతి ఏటా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తుంది.

అవధూత్ సాథేపై సెబీ వేటు

ఇన్వెస్టర్లకు రూ.546 కోట్లు రిఫండ్ చేయాలని ఆదేశం

న్యూఢిల్లీ: సామాజిక మాధ్యమాల ద్వారా పెట్టుబడి సలహాలిచ్చే ప్రముఖ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ (ఫిన్‌ఫ్లుయెన్సర్) అవధూత్ సాథేపై మార్కెట్ నియంత్రణ మండలి సెబీ వేటు వేసింది. స్టాక్ మార్కెట్ పాఠాల బోధన ముసుగులో పెట్టుబడి సలహాలు, రీసెర్చ్ అనలిస్ట్ సేవలందించేందుకు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన రూ.546.17 కోట్ల సొమ్మును, రూ.67.87 కోట్ల వడ్డీతో కలిపి తిరిగిచ్చేయాలని ఆయనకు చెందిన అవధూత్ సాథే ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్‌టీఏపీఎల్)ను సెబీ ఆదేశించింది. అంతేకాదు, ఏఎస్‌టీఏపీఎల్‌తో పాటు సాథేను రెండేళ్ల పాటు లేదా ఇన్వెస్టర్ల సొమ్ము రిఫండ్ చేసే వరకు (ఏది తర్వాత ఐతే అది) సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి నిషేధించింది. అలాగే, ఈ అకాడమీ, దాని వ్యవస్థాపకుడు అవధూత్ సాథే, డైరెక్టర్ గౌరీ అవధూత్ సాథేపై మొత్తం రూ.11.5 కోట్ల జరిమానా కూడా విధించింది.

ఇరాన్‌పై మరోసారి దాడులు చేస్తాం: ట్రంప్

న్యూఢిల్లీ : ఇరాన్‌పై మరో విడత సైనిక దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికాతో ఒప్పందానికి ముందుకు రాకపోతే ఇరాన్‌పై చిన్నపాటి ఎపిక్ ఫ్యూరీ ఆపరేషన్ చేపడతామని హెచ్చరించారు. అయితే, ఈ లోపే ఇరాన్ ఒప్పందానికి వచ్చే అవకాశం లేకపోలేదన్నారు. "ఒప్పందం రూపంలో లేదంటే మరో మార్గంలోనో ఈ యుద్ధం ముగుస్తుంది" అని చెప్పారు. అయితే, నిప్పుతో చెలగాటమాడొద్దని అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక చేసింది. తమపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడికి దిగితే గల్ఫ్ ప్రాంతంలో సముద్రగర్భ సమాచార కేబుళ్ల నుంచి సైనిక స్థావరాల వరకు వేటినీ విడిచిపెట్టబోమని ఇరాన్‌కు చెందిన ఓ సైనిక అధికారి హెచ్చరించారు. మరోవైపు, పశ్చిమాసియాలో తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో.. ఆ ప్రాంతంలోని వివిధ దేశాల నుంచి అమెరికా తన రాయబారులు, వారి కుటుంబ సభ్యులను ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది. అమెరికా అధికారులను లక్ష్యంగా చేసుకుని దాడులకు ఇరాన్ ప్రణాళికలు రచించిందని, కొన్ని ఇప్పటికే అమలు దశకు చేరాయన్న నిఘా వర్గాల సమాచారంతో విదేశాంగ శాఖ అప్రమత్తమైంది.

సూపర్ ఎల్ నినోపై రాజకీయాలు వద్దు!

ప్రజలకు అండగా ఉండాలి
ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు
రాష్ట్రంలో 20,018 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ డిమాండ్
నీటిని పొదుపుగా వాడండి
భూగర్భ జలాలు లేని చోట్ల వ్యవసాయ మోటార్లు ఆన్ చేయొద్దు
గ్రామీణ ఉపాధి కోసం
17 లక్షలకు పైగా పనుల గుర్తింపు
ఖమ్మం జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం



ప్రజా దీవెన, ఖమ్మం : సూపర్ ఎల్నినో ప్రభావంతో ప్రకృతి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాదు.. ప్రజలకు అండగా నిలవడమే రాజకీయ పార్టీల బాధ్యత కావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు చప్పట్లు కొట్టడం, గంటలు మోగించడం, దీపాలు వెలిగించడం ద్వారా ప్రభుత్వాలకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రస్తుతం సూపర్ ఎల్సినో ప్రభావంతో రాష్ట్రం వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం విచారకరమని వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే నెలల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువులు, కుంటలు, జలాశయాల్లో మిగిలి ఉన్న నీటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో భట్టి విక్రమార్క పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కొడుమూరు గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,648 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 20,018 మెగావాట్లకు చేరిందని వివరించారు. సాధారణంగా విద్యుత్ డిమాండ్ ఏటా 6 నుంచి 6.5 శాతం పెరుగుతుండగా, ఈ ఏడాది అక్టోబర్లో దాదాపు 25 శాతం పెరుగుదల నమోదైందని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్లో రోజువారీ విద్యుత్ వినియోగం 245.35 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది అక్టోబర్లో 335.05 మిలియన్ యూనిట్లకు చేరిందని తెలిపారు. ఇది సుమారు 37 శాతం పెరుగుదల అని వివరించారు. ఎండల తీవ్రతతో ఇళ్లలో విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు వ్యవసాయ పంపుసెట్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అవసరాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో పెరిగిన విద్యుత్ డిమాండ్ను తట్టుకునేందుకు ప్రభుత్వం ముం దస్తు ప్రణాళికతో విద్యుత్ మౌలిక సదుపాయాలను పాయాలను విస్తరిస్తోందన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి పెరుగుతున్నంచున ప్రజలు కూడా అవసరమైన మేరకే విద్యుత్ను వినియోగించాలని కోరారు.

15 లక్షల పంపు సెట్లకు భూగర్భ జలాల కొరత..

రాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉండగా, వాటిలో దాదాపు 15 లక్షల పంపుసెట్ల పరిధిలో భూగర్భ జలాల కొరత ఏర్ప ఉందని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. బోర్లలో నీరు లేకపోయినా మోటా ర్లు ఆన్ చేయడం వల్ల అవి కాలిపోవడమే కాకుండా, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్ ఫార్మర్లపైనా ప్రభావం పడే ప్రమాదముందని హెచ్చరించారు. భూగ ర్భజలాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో రైతులు వ్యవసాయమోటార్లను ఆన్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రధా న జలాశయాల్లో వినియోగానికి అందుబాటులో ఉన్న నీటి నిల్వలు తగ్గా యని భట్టి విక్రమార్క తెలిపారు. మొత్తం 470.22 టీఎంసీల నిల్వ సామర్థ్యా నికి సంబంధించి ప్రస్తుతం 178.60 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటు లో ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11.084 చెరువుల్లో దాదాపు 40 శాతం చెరువుల్లో పావు వంతు కంటే తక్కువ నీరు ఉందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఉన్న నీటి నీటిని విచ్చలవిడిగా పని వినియోగించకుండా తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు అండగా గ్రామీణ ఉపాధి పనులు

ఎలినినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గే పరిస్థితి ఏర్పడితే గ్రామీణ కూలీలు, రైతులకు ఉపాధి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే 9.1 లక్షల పనులను గుర్తించామని, అదనంగా మరో ఎనిమిది లక్షల పనులను గుర్తించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, సోక్ పిట్లు, బోర్ల రీచార్జి పనులు, పశువుల షెడ్లు, కోళ్ల షెడ్లు, నర్సరీలు, ఉద్యానవన ఆస్తుల అభివృద్ధి, నీటి తొట్లు, గ్రామీణ రహదారుల నిర్మాణం, చెరువులు, కాల్వలకు సంబంధించిన పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై పడే అవకాశం ఉంచని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి విక్రమార్క తెలిపారు.

పనిచేయనోళ్లకు పదవులవసరమా

రాష్ట్ర బీజేపీ నాయకులకు సునీల్ బన్సల్ అల్టిమేటం
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు.. బీజేపీ నిర్ణయం
1న హైదరాబాద్‌లో పాదయాత్ర
3న కరీంనగర్‌లో సభ



హైదరాబాద్, అక్టోబరు 24 : 'పని చేయండి.. లేకుంటే తప్పుకోండి.. మరొకరు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నార'ని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ పార్టీ నాయకులకు తేల్చిచెప్పారు. పనిచేయకుండా పదవుల్లో కొనసాగుతామంటే కుదరదని, వారిని తప్పిస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వారికి పదవులు అవసరమా? అని బన్సల్ పలువురు రాష్ట్ర పార్టీ నాయకులకు తలంటారు. 'రోజూ హైదరాబాద్ పార్టీ ఆఫీసుకు వచ్చి వెళ్లడం కాదు.. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారి సమస్యలు తెలుసుకోవాలి. స్పందించాల'ని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన బన్సల్.. తొలుత కోర్ కమిటీతో భేటీ అయ్యారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన... ఆ తర్వాత రాష్ట్ర పదాధికారులతో సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ సహ ఇన్‌చార్జిలు అభయ్‌పాటిల్, రేఖా శర్మ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బన్సల్ కొంతమంది నాయకులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 'వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నవాళ్లు పార్టీ పదవులను వదలుకోండి.. నియోజకవర్గాలకు వెళ్లి పనిచేసుకోండ'ని బన్సల్ సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలు తీసుకున్నారు. వచ్చే 6 నెలల్లో కీలక పరిణామాలుంటాయని బన్సల్ చెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంస్థాగతంగా మార్పులుచేర్పులుఉంటాయన్నట్లు సమాచారం.

ఎన్డీయే ప్రభుత్వంపై కాంగ్రెస్ కుట్ర

ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని బీజేపీనేతలు ఆరోపించారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదులను తరిమికొడదాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. 'ప్రధా న నగరాలు, జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, పాదయాత్రలు చేస్తాం. నవంబరు 1న హైదరాబాద్‌లో భారీ పాదయాత్ర నిర్వహిస్తాం. 3న కరీంనగర్‌లో నిర్వహించే ర్యాలీకి కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ హాజరవుతారు. నిర్మ ల్, సిద్దిపేట, వరంగల్‌లో కూడా ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో మేధావులతో 'సర్'పై సదస్సులు ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ తప్పుడు ప్రచారంపై వివరిస్తామ'ని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. కాగా, కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలపై పోరాటా లు ముమ్మరం చేయాలని నిర్ణయించినట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు పేర్కొన్నారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గానికి ఎన్.రాంచందర్‌రావు పేరు ఖరారైన ట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో దీనిపై పార్టీ జాతీయ అధ్యక్షుడు నిర్ణయం తీసుకుంటారని బన్సల్ తెలిపారు.

వారంలో అనుమతులివ్వకుంటే కాలేజీలు బంద్

కొందరు నకిలీ ఎన్వోసీలిస్తే అధికారులు నిద్రపోయారా?
లంచాలు వసూలు చేసేందుకే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
ఇంటర్ బోర్డుపై రాష్ట్ర ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు సతీష్ ఆరోపణ

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రైవేటు జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వడంలో ఇంటర్ బోర్డు ఘోరంగా విఫలమైందని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం విమర్శించింది. ఫీజు చెల్లించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 128 కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని సంఘం అధ్యక్షుడు గౌరీ సతీష్ పేర్కొన్నారు. లంచాలు వసూలు చేయడం, అందినకాడికి దండుకోవడమే లక్ష్యంగా ఇంటర్ బోర్డు అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం ఇక్కడ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను గౌరీ సతీష్ మీడియాకు తెలిపారు. ప్రతి పనికి లంచం అడుగుతూ ఇంటర్ బోర్డు అధికారులు కాలేజీల యాజమాన్యాల రక్తం తాగుతున్నారన్నారు. 128 కాలేజీలకు ఇప్పటివరకు అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని, వాటిలో ప్రవేశాలు పొందిన వేలాది విద్యార్థుల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. వారం రోజుల్లో అనుమతులు ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీలు బంద్ చేసి నిరసన తెలుపుతామన్నారు. నకిలీ ఎన్వోసీలపై కాలేజీల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారని, కొన్ని కాలేజీలు నకిలీలు సమర్పిస్తే వాటిని తనిఖీ చేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అని ప్రశ్నించారు. ఎన్వోసీలు నకిలీవే అయితే జిల్లా ఇంటర్ విద్య అధికారుల నుంచి బోర్డు అధికారుల వరకు అందరూ గుడ్డిగా ఎలా ఆమోదించారన్నారు. 'అసలో, నకిలీనో పరిశీలించకుండా నిద్రపోయారా? లంచాల రుచి మరిగిన అధికారులు విధులు నిర్వర్తించడం మానేశార'ని విమర్శించారు. కాలేజీల్లో చిన్నచిన్న లోటుపాట్లు చూపించి లంచాలు వసూలు చేసేందుకే బోర్డు కార్యదర్శి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇప్పటికే అధికారులు ప్రతి చిన్న పనికీ లంచాలు తీసుకుంటూ తమ రక్తం తాగుతున్నారని, మిగిలిన సగం రక్తాన్నీ తాగకుండా టాస్క్‌ఫోర్స్ రద్దు చేయాలన్నారు. ప్రతి ఏటా తమ కాలేజీలు అధికారికంగా రూ.45 కోట్లు చెల్లిస్తున్నాయని, వీటిని బోర్డు అధికారులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. బోర్డు ఆర్థిక లావాదేవీలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం సలహాదారు వరదారెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జూన్ నాటికి కాళేశ్వరం పునరుద్ధరణ సంపూర్ణం

వాటి నిర్మాణానికి వాడినంత కాంక్రీట్ మరమ్మతులకూ వాడాలి

స్టిల్లింగ్ బేసిన్ విస్తరించాలి..ఎగువన, దిగువన డయాఫ్రం వాల్స్ కట్టాలి

నీటిపారుదల శాఖ సలహాదారు కల్నల్ పరీక్షిత్ మెహ్రా వెల్లడి

ప్రజా దీవెన, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను 2027 జూన్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు నీటిపారుదల శాఖ సలహాదారు కల్నల్ పరీక్షిత్ మెహ్రా తెలిపారు. బ్యారేజీల పునరుద్ధరణకుప్రాథమిక డిజైన్లను సిద్ధం చేశామని, వాటికి కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ)లోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. తుది డిజైన్లకు ఆమోదం లభించగానే పనుల అంచనాలు సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్యారేజీల పునరుద్ధరణ ప్రణాళికపై పరీక్షిత్ మెహ్రా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యారేజీల నిర్మాణం సాంకేతికంగా 50 శాతమే పూర్తయ్యిందని తెలిపారు. వాటి నిర్మాణంలో ఎంత కాంక్రీట్‌ను వినియోగించారో ఇప్పుడు మరమ్మతులకు అంతే పరిమాణంలో వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. స్పిల్‌వే నుంచి విడుదల చేసే వరద ఉధృతి శక్తి దిగువన నేలకు తాకినప్పుడు అక్కడ భారీ గుంతలు ఏర్పడ్డాయని, బ్యారేజీల్లో నిల్వ చేసిన నీళ్లు వాటి పునాదుల కింది నుంచి ప్రవహిస్తూ ఈ గుంతల ద్వారా ఉబికి రావడంతో బ్యారేజీలకు నష్టం జరిగినట్టు పరీక్షల్లో తేలిందని వివరించారు. ఈ లోపాన్ని సరిచేయడానికి స్టిల్లింగ్ బేసిన్‌ను విస్తరించాల్సి ఉంటుందన్నారు. స్పిల్‌వే పొడవును మేడిగడ్డలో 46.8 మీటర్ల నుంచి 66 మీటర్లకు, అన్నారంలో 45 మీటర్ల నుంచి 66 మీటర్లకు, సుందిళ్లలో 30 మీటర్ల నుంచి 58 మీటర్లకు పొడిగించాల్సి ఉంటుందని వెల్లడించారు. బ్యారేజీల ఎగువన, దిగువన డయాఫ్రం వాల్స్‌ను నిర్మించి, వాటి పునాదులను ఆర్‌సీసీ కట్టడంతో పటిష్టపరుస్తామని చెప్పారు. కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ విషయంలో మూడు ప్రత్యామ్నాయాలు పరిశీలనలో ఉన్నట్టు తెలిపారు. దెబ్బతిన్న 6 పియర్లను తొలగించి, వాటిని పునర్నిర్మించి స్టిల్లింగ్ బేసిన్ సామర్థ్యాన్ని పెంచితే సరిపోతుందా...? లేక వాటిని తొలగించి క్రస్ట్ పాండ్ స్థాయికి స్పిల్‌వేను పొడిగించి పునర్నిర్మించాలా...? లేక ఏడో బ్లాక్‌ను పూర్తిగా తొలగించి డిజైన్‌లో పలుమార్పులతో కొత్తగా పునర్నిర్మించాలా...? అనే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు వెల్లడించారు.

బుర్ర లేకనే బిఆర్ఎస్ బురదజల్లుతోంది

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై వారివి మతిలేని విమర్శలు: ఉత్తమ్

ప్రజా దీవెన, హైదరాబాద్ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ విషయంలో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు బుర్రలేని, హేతుబద్ధత లేని విమర్శలు చేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్న వారు.. పేర్లు మార్చుకొని గోబెల్స్ అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. శనివారం సచివాలయంలో కార్మికశాఖ మంత్రి జి.వివేక్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, గ్యాదరి బాలమల్లు, పటోళ్ల సంజీవ్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీ గేట్లు దించితే తప్ప కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని పంపింగ్ చేయలే మని తెలిపారు. మేడిగడ్డలో కుంగిన ఏడో బ్లాకు పునరుద్ధరించకుండా.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీకు మరమ్మతులు చేయకుండా గేట్లు దించలేమని చెప్పారు. ఈ బ్యారేజీల గేట్లన్నీ తెరిచే ఉంచాలని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) సిఫారసు చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపడుతుంటే బీఆర్ఎస్ నేతలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లలో రూ. 1.80 లక్షల కోట్లను నీటిపారుదలశాఖపై వెచ్చించినప్పటికీ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ఈ రోజు పడుతున్న కష్టాలకు బీఆర్ఎస్ పార్టీయే కారణమని విమర్శించారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడమే తప్పుడు నిర్ణయమని, అప్పట్లో రూ. 38 వేల కోట్లు వెచ్చించి ఉంటే ప్రాణహిత–చేవెళ్ల ఎత్తిపోతల పథకం కింద తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం పూర్తి కావడమే కాకుండా 16.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని తెలిపారు. కమీషన్ల కక్కుర్తితోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ కట్టింది... కుంగింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే బీఆర్ఎస్ నేతలు సంతోషిస్తున్నారని ఆరోపించారు.

మంత్రి పదవిని పీకినా సిగ్గు రాలేదా?

ఆరు నెలలు అవకాశం ఇస్తే కాళేశ్వరం బ్యారేజీలను మరమ్మతులు చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు విసిరిన సవాలుపై మంత్రి స్పందించారు. నీటిపారుదలశాఖ మంత్రిగా పనికిరారని నాడు కేసీఆర్ మంత్రి పదవి నుంచి పీకేశారని, అయినా సిగ్గురాలేదా? అని మండిపడ్డారు. బ్యారేజీలు డిజైన్ చేసినప్పుడు షీట్‌పైల్స్ వినియోగించాలని ఉండగా... సీకెంట్ పైల్స్ వాడేందుకు అనుమతినిచ్చింది హరీశ్‌రావేనని, ఏ కమీషన్ల కక్కుర్తితో ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. వారు కట్టిన బ్యారేజీలు విఫలమైనప్పటికీ సిగ్గు లేకుండా బ్యారేజీల వద్దకు పోతున్నారని మండిపడ్డారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ..ప్రాణహిత–చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టి ఉంటే గ్రావిటీతో నీరు అందేదని, అలా కాకుండా 100 కిమీల కిందికి వెళ్లి పంపింగ్ చేసేలా కేసీఆర్ తుగ్లక్ నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును తెరమీదికి తెచ్చారని విమర్శించారు.

బంగాళాఖాతంలో తుఫాన్!

వాయుగుండంగా బలపడిన తీవ్ర అల్పపీడనం

ఎల్లుండి నుంచి 3 రోజుల పాటు భారీ వర్షాలు

ప్రజా దీవెన, హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం ఉదయానికే తీవ్ర అల్పపీడనంగా.. రాత్రికి వాయుగుండంగా మారింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. సోమవారం ఉదయానికి తుఫాన్‌గా మారి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత మరింత బలపడి తీవ్ర తుఫాన్‌గా మారి ఈ నెల 28వ తేదీన తీరం దాటుతుంది. దీని ప్రభావంతో 27, 28, 29వ తేదీల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. 27న యెల్లో అలెర్ట్, 28న రెడ్, ఆరెంజ్, 29న యెల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని.. ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

ఫస్ట్ లుక్‌లోనే ఫిక్సయ్యా!

నా విషయంలో రాజీవ్ కూడా అలానే అనుకున్నారు

రాజీవ్ అందగాడు.. సౌమ్యుడు..


ఇంగ్లండ్ కేంబ్రిడ్జ్‌లోని ఓ గ్రీక్ రెస్టారెంట్‌లో ఆయనతో పరిచయం ఏర్పడింది

ప్రేమ చిగురించిందీ అప్పుడే.. ఎన్నో జ్ఞాపకాలతో

రాజీవ్‌తో నేను ఓ ప్రపంచాన్నే నిర్మించుకున్నాను

అదంతా మీ కోసం పుస్తకం రూపంలో..: సోనియా

10న ఆత్మకథ ఆవిష్కరణ.. ఇన్‌స్టా, ఎక్స్‌లో పోస్టు



న్యూఢిల్లీ, అక్టోబరు 24: రాజీవ్ గాంధీతో సోనియా గాంధీకి ఎలా పరిచయమైంది? ఆయన్ను ఆమె తొలిసారిగా ఎప్పుడు, ఎక్కడ కలిశారు? ఈ విషయాలను స్వయంగా సోనియానే వెల్లడించారు. అంతేనా.. రాజీవ్‌ను ఫస్ట్‌టైమ్ చూసీ చూడగానే తన మనసులో పొంగిపొర్లిన భావాల పరంపరనూ ఆమె పంచుకున్నారు. రాజీవ్‌తో పరిచయమేర్పడిన 1965 సంవత్సరంలోకి వెళ్లిపోయి.. "ఆయన చాలా అందంగా ఉండేవారు" అంటూ కాస్త నవ్వు, ఆనంద చాయలు మిళితమైన వదనంతో యువతీయువకులుగా తమ తొలి పరిచయం నాటి మధుర జ్ఞాపకాలను ఆమె గుర్తు చేసుకున్నారు. "నేను తొలిసారిగా రాజీవ్‌ను చూసినప్పుడే నా జీవిత భాగస్వామి ఆయనేనన్న భావన నాకు కలిగింది. ఆ టైమ్‌లో ఆయన కూడా నా విషయంలో అలాగే అనుకున్నారని నాకు తెలిసింది. ఆయనతో నా తొలిచూపులు, తొలిసారి మాటలు కలిసిన క్షణాలు ఎప్పుడూ తాజాగానే ఉంటాయి" అంటూ సోనియా నాటి జ్ఞాపకాల దొంతరలోకి వెళ్లిపోయారు. "బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్" పేరుతో సోనియా గాందీ తన ఆత్మకథను అక్షరబద్ధం చేసిన సంగతి తెలిసిందే కదా! ఈ పుస్తకం నవంబరు 10న పాఠకులకు అందుబాటులోకి రానుంది. ఈ పుస్తకంలో ఇటలీలో తన బాల్య స్మృతులు, 18 ఏళ్ల యువతిగా ఉన్నప్పుడు రాజీవ్‌తో తొలిసారిగా కలిసిన మాటలు, ఆయనతో సాగిన ప్రేమ ప్రయాణం, అది పెళ్లి పీటలదాకా దారి తీసిన తీరు.. ఇలా అన్ని సంగతులను సోనియా గాంధీ 544 పేజీలతో కూడిన ఆత్మకథలో పంచుకున్నారు. యువతిగా సోనియా గాంధీ ఇంగ్లండ్‌లో మంచి ఇటాలియన్ ఫుడ్డు కోసం చక్కని రెస్టారెంట్ కోసం వెతకడం ఆమెకు కోరుకున్న జీవిత భాగస్వామని సంపాదించి పెట్టింది. రాజీవ్ వర్చస్సు మాత్రమే కాదు.. ఆయన మనసూ అందమైనదేనని సోనియా కొనియాడారు. స్టూడెంట్‌గా కేంబ్రిడ్జిలో గడిపిన రోజులనూ గుర్తుచేసుకున్నారు. కాగా మరో పదిహేను రోజుల్లో పుస్తకం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఇన్‌స్టా వేదికగా సోనియా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఎక్స్‌లోనూ పోస్టు పెట్టారు. అప్పట్లో రాజీవ్‌తో కలిసి తాను దిగిన ఫొటోలనూ పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను రాజీవ్‌ను ఇంగ్లండ్‌లో మొదటిసారి కలిసిన ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు.

కేంబ్రిడ్జ్‌లో ద వర్సిటీ పేరుతో ఓ గ్రీక్ రెస్టాంట్ ఉండేది. ఆ రోజుల్లో ఇంగ్లండ్‌లో మంచి ఫుడ్డు దొరికే అరుదైన రెస్టారెంట్లలో ఆ రెస్టారెంట్ ఒకటి. అక్కడ భోజనం చేసేందుకు భారత్, ఇటలీకి చెందిన విద్యార్థులు వచ్చేశారు. రాజీవ్, నేను తొలిసారిగా ఆ రెస్టారెంట్‌లోనే కలుసుకున్నాం. ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా మాకు పరిచయమేర్పడింది. తర్వాత రాజీవ్, నేను చక్కని స్నేహితులమయ్యాం. రాజీవ్ చాలా సౌమ్యుడు. ఈ లక్షణం ఆయనలో తొలిచూపులోనే ప్రస్ఫుటంగా కనిపించింది. చిన్న గ్రీక్ రెస్టారెంట్‌లోనే మా ప్రేమ చిగురు తొడిగింది. ఇద్దరి మధ్య ప్రేమ, నవ్వులు, ఎన్నో మధురమైన జ్ఞాపకాలతో రాజీవ్‌తో నేను ఓ ప్రపంచాన్నే సృష్టించుకున్నాను. ఆ జ్ఞాపకాలనే ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం ద్వారా మీతో పంచుకోబోతున్నాను" అని సోనియా చెప్పుకొచ్చారు. వీడియోలో.. పుస్తకం తొలికాపీని సోనియా అందుకొని కొన్ని పుటలు తిరగేశారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న కుమార్తె ప్రియాంకతో మిఠాయిలు పంచుకున్నారు. ఇద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. సోనియా తన ఆత్మకథలో ఇందిర, రాజీవ్‌లు హత్యకు గురైనప్పటి విషాద జ్ఞాపకాలు, ఆ తర్వాత రాజకీయాల్లోకి రావాల్సిన పరిస్థితులు, ఆ రంగంలో ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. ఇప్పటిదాకా సోనియాకు ఏ సామాజిక మాధ్యమంలోనూ ఖాతా లేదు. ఎక్స్‌లో, ఇన్‌స్టాలో ఆమెకు ఇదే తొలిపోస్టు కావడం గమనార్హం! పరస్పరం పరిచయమైన మూడేళ్లకు అంటే 1968లో సోనియా, రాజీవ్‌లకు వివాహమైంది.

అరుణాచల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఇంటిపై దాడి



ఈటానగర్ : అప్పర్ సియాంగ్ బహుళార్థసాధక డ్యామ్(సంప్) నిర్మాణానికి వ్యతిరేకంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. డ్యామ్ నిర్మాణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సియాంగ్, అప్పర్ సియాంగ్, తూర్పు సియాంగ్ జిల్లాల్లో 12 గంటల బంద్ నిర్వహించారు. ఆ సందర్భంగా గెకు ప్రాంతంలో ఆందోళనకారులపైకి భద్రతాదళాలు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించగా నలుగురు మహిళలకు గాయాలయ్యాయని ప్రచారం జరగడంతో ఆందోళన హింసాత్మకంగా మారింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు రాళ్ల దాడులు, దహనాలు కొనసాగాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కలింగ్ మొయోంగ్, ఎమ్మెల్యేలు నినాంగ్ ఎరింగ్, ఓని పన్యాంగ్‌ల ఇళ్లు, నివాస సముదాయాలపై ఆందోళనకారులు దాడిచేసి, ధ్వంసం చేశారు. జాతీయ జలవిద్యుత్ సంస్థ స్థానిక కార్యాలయానికీ ఆందోళనకారులు నిప్పుపెట్టారు. పసీఘాట్ పోలీసుస్టేషన్ పైనా దాడి చేశారు. ఏడు వాహనాలను దహనం చేశారు. టిబెట్‌లోని యర్లుంగ్ సంగ్పో నదిపై చైనా మెగా డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనికి పోటీగా అరుణాచల్‌లో సియాంగ్ నదిపై 10 వేల మెగావాట్ల నుంచి 11 వేల మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ డ్యామ్‌ను భారత్ నిర్మిస్తోంది.

పార్కింగ్ స్థలం కోసం హత్య.. స్నేహితులే చంపేశారు..

న్యూఢిల్లీ : పార్కింగ్ కోసం మొదలైన వివాదం ఓ వ్యక్తి ప్రాణం తీసింది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిందీ ఘటన. అయితే ఆ వ్యక్తిని తన స్నేహితులే చంపినట్టు తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృత్‌సర్‌లోని ఆనంద్ అవెన్యూలో అమిత్ సబర్వాల్ అనే వ్యక్తి నివాసముంటున్నారు. ఆయన స్నేహితులు అభీ షా, సన్నీ షా, రితిక్ షా (ముగ్గురూ అన్నదమ్ములు) కూడా అక్కడే నివసిస్తున్నారు. శుక్రవారం నైట్ పార్టీ నుంచి ఇంటికి వచ్చిన అమిత్.. తన పార్కింగ్ స్థలంలో స్నేహితులు స్కూటర్‌ను పార్క్ చేయడం చూశారు. దీంతో స్థలాన్ని ఖాళీ చేసి, తన వాహనానికి చోటు ఇవ్వాలని ఆయన అడిగారు. ఇందుకు స్నేహితులు నిరాకరించారు. ఇలా వీరి మధ్య గొడవ మొదలై.. మాటామాటా పెరిగింది. ఒక్కసారిగా క్షణికావేశానికి గురైన అభీ షా దేశీ తుపాకీతో అమిత్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో అమిత్ సబర్వాల్ తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల శబ్దాలు విన్న ఆయన కుటుంబ సభ్యులు ఎవరో టపాసులు పేలుస్తున్నారనుకున్నారు. కానీ బయటకొచ్చి చూస్తే.. అమిత్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. సీసీటీవీ పరిశీలించి, నిందితులు అభీ షా, సన్నీ షా, రితిక్ షాలను అదుపులోకి తీసుకున్నారు. అమిత్‌పై ఆరు రౌండ్లు ఫైర్ చేసినట్టు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.



పీఎం రహత్ పథకాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలి

ప్రజా దీవెన, నల్లగొండ: రోడ్డు ప్రమాద బాధితులకు మెరు గైన వైద్యం అందించడంలో "పీ ఎం రాహత్ పథకం" కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.పీఎం ర హత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆ క్సిడెంట్ విక్టిమ్స్) హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ (ట్రీట్మెంట్) పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సం బంధిత శాఖల ఉన్నతాధికారు లతో కలిసి శనివారం అన్ని జిల్లా ల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, "పీఎం రహత్" పథకాన్ని జిల్లాలో సమర్థవం తంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్ష ణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్ర మాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెం టనే అప్రమత్తమవ్వాలని , నగ దు, బాదితుల సమాచారం అం దుబాటులో లేని కారణంగా వైద్యసేవలు నిరాకరించకూడ ద న్నారు. సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో ప్రమా దాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని అన్నారు.ఆరోగ్యశ్రీ కింద నల్లగొండ జిల్లాలో 38 ఆస్పత్రులు ఉండగా ఇందులో 13 ఆస్పత్రులు ఇంకా రిజిస్టర్ చేసుకోలేదని నవంబర్ 1 లోగో రిజిస్టర్ చేసుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకోవాలని డిఎంహె చ్ఓ ను ఆదేశించారు. అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులను నిర్దే శిత టీఎంఎస్ పోర్టల్ లో నమో దు చేయాలని ఆసుపత్రులు

యుఎంపి టి ఎమ్.ఎస్ లాగిన్లు క్రియాశీలకంగా పని చేసే విధంగా ఉండాలని కంట్రోల్ రూమ్ సిస్టం కంప్లీట్ చేయాలని అన్నారు. అం తకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బా ధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధా నం, నిధుల విడుదల ప్రక్రియపై తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగి న వెంటనే బాధితుడిని ఆసుప త్రిలో చేర్పించడానికి పోలీస్ ఆ మోదిత కేసులకు గరిష్టంగా 1 ల క్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని, ప్రమాదం తర్వాత బాదితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ , స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీవాణి, జిల్లా వైద్య అధికారి రాహుల్ , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండలో అధికారుల సంయుక్త తనిఖీలు, నాలుగు కేసులు నమోదు

బియ్యం, కిరాణా, వంట నూనె దుకాణాలపై తనిఖీలు

తూనికలు, కొలతల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ : వినియోగదారులకు సరైన తూ కం అందించడంతో పాటు వ్యా పార లావాదేవీల్లో పారదర్శక త ను పెంపొందించేందుకు నల్ల గొండ పట్టణంలో లీగల్ మెట్రా లజీ, పౌర సరఫరాల శాఖల అ ధికారులు సంయుక్తంగా తనిఖీ లు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం బి య్యం దుకాణాలు, కిరాణా షా పులు, వంట నూనెల విక్రయ కేం ద్రాల్లో తనిఖీలు చేపట్టారు. ని బంధనల ఉల్లంఘనలకు సంబం ధించి నాలుగు కేసులు నమోదు చేశారు.జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారులు, డీటీ సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. దుకాణాల్లో వినియోగిస్తున్న తూ నికల పరికరాల ధృవీకరణ, అధి కారిక ముద్రలు, తూనికలు కొల తలకు సంబంధించిన నిబంధన ల అమలును క్షుణ్ణంగా పరిశీలిం చారు.లీగల్ మెట్రాలజీ చట్టం-- 2009, సంబంధిత నిబంధన ల ను ఉల్లంఘించిన వ్యాపార సం స్థలపై అధికారులు కేసులు న మోదు చేశారు. వ్యాపారులు ధృ వీకరణ పొంది, అధికారిక ముద్ర లు కలిగిన తూనికల పరికరాలనే వినియోగించాలని స్పష్టం చేశా రు. వినియోగదారులకు సరైన తూకం అందించడంతో పాటు చ ట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. తూనికలు, కొలతల్లో అక్రమాల కు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. విని యోగదారులు తక్కువ తూకం, తప్పుడు కొలతలు లేదా ఇతర ఉల్లంఘనలను గుర్తించినప్పుడు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. వి నియోగదా రుల హక్కుల పరిర క్షణే లక్ష్యంగా తనిఖీలు కొనసా గుతాయని అధికారులు స్పష్టం చేశారు.

ఇటుకులపహాడ్‌లో ఇద్దరికి వికలాంగుల పెన్షన్లు మంజూరు



శాలిగౌరారం : శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో పుట్టుక తోనే వికలాంగుల లైన జిల్లోజు పూలమ్మ, జిల్లోజు రాములు అనే ఇద్దరికి వికలాంగుల పెన్షన్లు మంజూరయ్యాయి.

గతంలో వీరి కోసం చేసిన పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు డిఆర్డి ఏ పీడీ శేఖర్ రెడ్డి ఈ పెన్షన్లను మంజూరు చేశారు. మంజూరైన పెన్షన్ ను ఒకోక్కరికి 4 వేల చొప్పున గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్, ఉప సర్పంచ్ సుల్తాన్ యల్లయ్యలు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైగుల్ల అవిలయ్య, వార్డు మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ బొట్టుగూడ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజా దీవెన నల్లగొండ టౌన్: నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టు గూడ కోమటిరెడ్డి ప్రతీక్ ప్రాథమి క, ఉన్నత పాఠశాలలో పదవ త రగతి చదివే విద్యార్థులు పరీక్ష లో ప్రథమ ర్యాంకులు సాధిస్తే రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సొంత ఖర్చుల తో ఢిల్లీ పర్యటనకు తీసుకెళ్లను న్నారని జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ తెలిపారు. విమాన ప్రయాణ ఖర్చులతో పాటు, ఇతర ఖర్చు లు, షాపింగ్ ఖర్చులను కూడా ఆర్ అండ్ బి శాఖ మంత్రి భరి స్తారని, ఢిల్లీలోని ప్రముఖ పర్యా టక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తారని చెప్పారు. శనివారం జిల్లా కలెక్టర్ బొట్టు గూడలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్ర భుత్వ ప్రాథమిక, ఉన్నత పా ఠ శాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యా లు, విద్యా ప్రమాణాలు,మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 7 తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, విద్య పు రోగతి, సమస్యలను అడిగి తె లుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠాలు ఎలా బోధిస్తున్నారని? చదువులో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? అని ప్ర శ్నించారు. ఉపాధ్యాయులు బా గా బోధిస్తున్నారని, తమకు ఎ లాంటి ఇబ్బందులు లేవని విద్యా ర్థులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం పదవ తరగతిని సం దర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి కష్ట పడి చదివి మంచి మార్కులు సా ధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగా లని సూచించారు. రిప్లెక్షన్, నాన్ రిప్లెక్షన్‌కు సంబంధించిన అంశా లపై ప్రశ్నించగా, విద్యార్థులు బో ర్డుపై సమాధానాలను వివరించి న తీరును జిల్లా కలెక్టర్ పరిశీ లించారు. 8,9,10 తరగతుల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గు ర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ప్రిన్సి పల్ సురేష్ కుమార్ ను ఆదేశిం చారు. తక్కువ మార్కులు సా ధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రతి విద్యార్థికి నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించి మెరుగైన మార్కులు సాధించేలా బోధన అందించాలని చెప్పారు. విద్యా ర్థుల పరీక్షల జవాబు పత్రాలను పరిశీలించి, వారి అభ్యసన స్థా యిని అంచనా వేశారు. మూత్రశాలలు పరిశీలించిన క లెక్టర్, నీటి కుళాయిల్లో లీకేజీలు లేకుండా చూడాలని, అవసర మై న చోట కొత్త కుళాయిలను ఏ ర్పాటు చేయాలని ఆదేశించా రు.నీటి వృథాను అరికట్టేందుకు పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల కు అవగాహన కల్పించాలని చె ప్పారు. ఎల్‌నినో ప్రభావం కార ణంగా రానున్న రోజుల్లో నీటి వి నియోగంపై మరింత అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉంద ని ,ప్రతి నీటి చుక్కను పొదుపు గా వినియోగించుకోవాలని, ఎక్క డా నీరు వృథా కాకుండా విద్యా ర్థులు బాధ్యతగా వ్యవహరిం చాలని చెప్పారు. పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం ప్రార్థన సమ యంలో విద్యార్థులతో నీటి సం రక్షణ ప్రతిజ్ఞ చేయించాలని ప్రిన్సి పల్‌ను ఆదేశించారు. విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక బాధ్యత అలవర్చు కోవాలని, నీటి సంరక్షణపై తమ ఇంటితోపాటు, పరిసర ప్రాంతా ల్లోనూ ప్రచారం చేయాలని కలె క్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యార్థు ల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిం చడం, వెనుక బడిన విద్యార్థుల ను ముందుకు తీసుకురావడం ద్వారా మెరుగైన విద్యా ఫలితా లు సాధించాలని ఆయన ఉ పాధ్యాయులకు సూ చించారు. అడిషనల్ డైరెక్టర్ రా మాచారి, ఎంఈఓ అరుంధతి, ప్ర ధానో పా ధ్యాయులు సురేష్ కుమార్, సు ధారాణి,వెంకటేశ్వర్లు తదితరు లు ఉన్నారు.



ఈనెల 28న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ పర్యటన

నల్లగొండ టౌన్: ఈనెల 28న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నల్గొండ జిల్లాకు రానున్న ట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ప ర్సన్ 28వ తేదీ ఉదయము 8 గంటల 15 నిమిషాలకు హైదరా బాదులో బయలుదేరి ఉదయం 10 గంటల 15 నిమిషాలకు న ల్గొండలోని ఆర్ అండ్ బిగెస్ట్ హౌ స్ కు చేరుకుంటారని తెలిపారు. ఉదయం 10 గంటల 15 నిమి షాల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోనే ఉండి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరిస్తార ని పేర్కొన్నారు. అంతేకాక స్థాని కంగా ప్రభుత్వ పాఠశాలలు, వ సతి గృహాలు, ఆస్పత్రులు సంద ర్శిస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం 6:30 గంటలకు బ యలుదేరి తిరిగి హైదరాబాద్ వెళ్తారని తెలిపారు. ఎవరైనా వారి సమస్యలకు సం బంధించిన ఫిర్యాదులను ఈ నె ల 28 వ నేరుగా గౌరవ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు సమర్పించవచ్చని వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రి యను విస్తృతంగా చేపట్టాలి

సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

ఎల్ నీనోపై ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్







ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను విస్తృ తంగా చేపట్టాలని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి రాంరెడ్డి స ర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రే ణులు సమన్వయంతో పనిచే యాలని ఎమ్మెల్సీ కేతావత్ శం క ర్ నాయక్ పిలుపునిచ్చారు. శని వారం నల్లగొండలోని మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కా ర్యాలయం (ఇందిరా భవన్)లో నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక స మావేశంలో ఆయన ముఖ్య అ తిథిగా పాల్గొని ప్రసంగించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓ టరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులంతా కృషి చేయాల న్నారు. ఓటరు నమోదు ప్రక్రి య పై పట్టభద్రులకు అవగాహన క ల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకు నేలా పార్టీ నాయకులు, కార్యకర్త లు చొరవ చూపాలన్నారు. ఓట రు నమోదు కార్యక్రమాన్ని ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.పట్టభద్రులను ప్ర త్యక్షంగా కలిసి నమోదు ప్రక్రియ వివరాలను తెలియచేయ డంతో పాటు అర్హతలు, అవసరమైన ప త్రాలు, దరఖాస్తు విధానంపై అ వగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమ న్వయంతో పనిచేసి దీనిని విజ యవంతం చేయాలని కోరారు. నియోజ కవర్గ స్థాయి నుంచి గ్రా మాలు, పట్టణాల వరకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా బా ధ్యతలు తీసుకుని ఓటరు నమో దు కార్యక్రమాన్ని ముందుకు తీ సుకెళ్లాలని పేర్కొన్నారు. కాం గ్రె స్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సర్వో త్తమ్ రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరా రు.యువత, నిరుద్యోగ పట్టభ ద్రులతో విస్తృతంగా మమేకం కా వాలని,వారి సమస్య లు, ఆకాంక్ష లను తెలుసుకుంటూ, ప్రజాస్వా మ్య ప్రక్రియలో ఓటు హక్కు ప్రా ధాన్యతను వివరించాల న్నారు. ఓటరు నమోదు కార్యక్రమం సక్ర మంగా సాగేందుకు స్థానికంగా స మన్వయం చేసుకుంటూ, కార్య క్రమపురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలి. అర్హులైన పట్ట భ ద్రులు ఎవరూ ఓటరు నమోదు కు దూరం కాకుండా చూడాలని తెలిపారు.ఓటరు నమోదు విష యంలో పట్టభద్రులకు ఎదుర య్యే సందేహాలను నివృత్తి చేసి, సరైన సమాచారాన్ని అందించేం దుకు కృషి చేయాలన్నారు. ఓట రు నమోదు నుంచి ఎన్నికల ప్ర చారం వరకు ప్రతి దశలో పార్టీ నా యకులు, కార్యకర్తలు బాధ్య తాయుతంగా వ్యవహరించి, పా ర్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నవంబర్ 6 వరకు ఓటరు నమో దు ప్రక్రియ ఉన్నందున పార్టీలోని ప్రతి ఒక్కరు దీనిలో భాగస్వాము లై వేగవంతం చేయాలని అన్నా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకా లను అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎ న్నికల 34 నియోక వర్గాలకు సం బంధించిందని, కాంగ్రెస్ పార్టీ బ లపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నా రు.ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు లేక కరువు పరిస్థితులు ఏర్పడ్డా యని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నా యని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయ కులు సమర్థ వంతంగా తిప్పి కొట్టాలని పిలు పునిచ్చా రు. నగర మేయర్ శ్రీమతి బుర్రి చైత న్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముం దంజలో ఉండాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తున్నాడని అన్నా రు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం అందరూ సమన్వ యంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అ ధ్యక్ష వహించిన నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రె డ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బు ర్రి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ను వేగవంతం చేయాలని కోరా రు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అ భ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మనమంతా ఎల్లవేళలా వెన్నుద న్నుగా ఉండాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్సీ ఓటర్ నమోదు ప్రక్రియ కోసం ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మే యర్ మహమ్మద్ అప్రఫ్ అలీ అ మేర్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమే ష్ గౌడ్, నల్లగొండ, కనగల్ మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు గడ్డం అనుప రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు పాదూరి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగుల సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్య క్షు డు మామిడి కార్తీక్, జిల్లా విజి లె న్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ స భ్యులు పాదం అనిల్, ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, పలువురు కార్పొరే టర్లు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ, మ హిళా కాంగ్రెస్, యువజన కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరుస విషాదాలు.. దేశవ్యాప్తంగా ఘోర ప్రమాదాలు

జిలెటిన్ పేలుడులో ఐదుగురు మృతి, రోడ్డు ప్రమాదాల్లో పలువురు దుర్మ ర ణం

ప్రజా దీవెన, క్రైమ్ న్యూస్ డెస్క్: దేశంలోని పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు, హ త్యలు, కాల్పుల ఘటనలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఆంధ్రప్ర దే శ్‌లో రహదారి నిర్మాణ పనుల కో సం అమర్చిన జిలెటిన్ స్టిక్స్ పేలి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, తె లంగాణలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మరోవైపు విదేశాల్లో కాల్పులు, సైనిక శిక్షణ విమానా ల ప్రమాదాలు కలకలం రేపాయి. కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చిన ఈ ఘటనలపై పో లీ సులు, సంబంధిత అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జిలెటిన్ స్టిక్స్ పేలి ఐదుగురు స్పాట్ డెడ్

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మం డలం పినకోట గ్రామం వద్ద ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ర హ దారి నిర్మాణ పనుల్లో భాగంగా కొండను తొలిచేందుకు అమర్చిన జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఐదుగు రు అక్కడికక్కడే మృతి చెందా రు. మృతుల్లో ఓ ప్రభుత్వ ఉపా ధ్యాయురాలు, ముగ్గురు కార్మి కులు, ఒక డ్రైవర్ ఉ న్నట్లు సమా చారం. విశాఖపట్నానికి చెందిన ఉ పాధ్యాయురాలు సునీత పా ఠశాలకు వెళ్తున్న సమయంలోఈ ప్రమాదానికి గురై ప్రాణాలు కో ల్పోయినట్లు తెలుస్తోంది. దేవరా పల్లికి చెందిన మణి, చీ డికాడకు చెందిన నారాయణ రా వు, కడపకు చెందిన పవన్ కు మార్ మృతుల్లో ఉన్నారు. డ్రై వర్ వివరాలు తెలియాల్సి ఉం ది. పేలుడు ధాటికి సమీపంలోని రెండు వాహనాలు పూర్తిగా ధ్వం సమయ్యాయి. సమాచారం అం దుకున్న పోలీసులు ఘటనా స్థ లానికి చేరుకుని సహాయక చర్య లు చేపట్టారు. పేలుడుకు గల కా రణాలు, భద్రతా ప్రమాణాల అ మలుపై దర్యాప్తు కొనసాగుతోం ది.

లారీని ఢీకొన్న కారు, ఇద్దరు యు వకులు మృతి

తెలంగాణలోని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగా పూర్ శివారులో జాతీయ రహ దారి-563పై ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. పెద్దపల్లి జిల్లా రా మగుండం ప్రాంతానికి చెందిన ఏ డుగురు యువకులు విజయవా డ కనకదుర్గమ్మ దర్శనం ముగిం చుకుని కారులో స్వగ్రామానికి తి రిగి వస్తుండగా, ముందు వెళ్తున్న లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బట్టారి అరవింద్ (20), మచ్చ సాయి (20) మృతి చెందారు. మరో ఐదుగురు యు వకులు ఎరుకల సాయికృష్ణ, మ చ్చ ఆదర్శ్, ముఖియా, వివేక్, శ్రీ కర్ తీవ్రంగా గాయపడ్డారు. వారి లో ఇద్దరిని మెరుగైన చికిత్స కో సం హైదరాబాద్‌కు తరలించిన ట్లు సమాచారం. కారు ముందు భాగం లారీ కిందకు దూసుకెళ్ల డంతో వాహనం నుజ్జునుజ్జయిం ది. పోలీసులు కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నారు.

చర్చిలో దుండగుల దాడి.. ఏ డు గురు మృతి, 34 మందికి గాయా లు

జోర్డాన్‌లోని ఓ చర్చిలో ప్రార్థన లు జరుగుతున్న సమయంలో కాల్పులు జరిగినట్లు అందిన స మాచారం కలకలం రేపింది. ఆ యుధాలతో చొరబడిన దుం డ గులు కాల్పులు జరపడంతో ఏ డుగురు మృతి చెందగా, మరో 3 4 మంది గాయపడినట్లు సమా చారం. ప్రార్థనల కోసం పెద్ద సం ఖ్యలో భక్తులు అక్కడికి చేరుకు న్న సమయంలో ఈ ఘటన చో టుచేసుకోవడంతో ప్రజలు భ యంతో పరుగులు తీశారు. స మాచారం అందుకున్న భద్రతా బ లగాలు, వైద్య బృందాలు ఘట నాస్థలికి చేరుకుని సహాయక చ ర్యలు చేపట్టాయి. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమం గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు సంబంధించిన వివ రాలు, దాడి వెనుక కారణాలు, నిందితుల గుర్తింపుపై అధికారిక ధృవీకరణ అవసరం.

ఎఫ్‌బీఐకి చిక్కిన మోస్ట్ వాంటె డ్ గ్యాంగ్‌స్టర్?

భారత దర్యాప్తు సంస్థలు, ఢిల్లీ, హర్యానా పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న అంతర్జాతీయ గ్యాంగ్‌స్టర్ హిమాన్షు భౌను అ మెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇ న్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. హత్యలు, కిడ్నాప్‌లు, దాడులు, బెదిరింపుల ద్వారా వసూళ్లకు సంబంధించిన పలు కేసుల్లో అత డిపై ఆరోపణలు ఉన్నట్లు కథనా లు పేర్కొంటున్నాయి. లారెన్స్ బి ష్ణోయ్ ముఠాకు ప్రత్యర్థిగా భా వించే హిమాన్షు భౌ విదేశాల్లో ఉంటూ తన నేర కార్యకలాపా ల ను కొనసాగించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. అయితే అరెస్టు, తదుపరి న్యా యపరమైన చర్యలు, భారత్‌కు అప్పగించే ప్రక్రియకు సంబంధిం చిన వివరాలను అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది.

ఆదిలాబాద్ రిమ్స్‌లో విషాదం

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో తీ వ్ర విషాదం చోటుచేసుకుంది. ఉ ట్నూరుకు చెందిన బి. సునీత అ నే ఏడు నెలల గర్భిణీ మృతి చెం దగా, ఆమె గర్భంలోని కవల శిశు వులు కూడా ప్రాణాలు కోల్పోయి నట్లు సమాచారం. దీంతో ఒకే ఘ టనలో ముగ్గురు మృతి చెంద డంతో కుటుంబ సభ్యులు కన్నీ రుమున్నీరవుతున్నారు. కాళ్ల వా పులతో ఈ నెల 21న ఆమె ఆ స్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. చి కిత్స పొందుతున్న సమయంలో రక్తపోటు పెరగడంతో మృతి చెం దినట్లు సమాచారం. వైద్యుల ని ర్లక్ష్యం కారణంగానే ఈ విషాదం చోటుచేసుకుందని కుటుంబ స భ్యులు ఆరోపిస్తూ సమగ్ర విచా రణకు డిమాండ్ చేశారు. అయితే వైద్యుల నిర్లక్ష్యంపై వచ్చిన ఆరో పణలు ఇంకా అధికారికంగా ని ర్ధారణ కాలేదు. ఘటనపై సం బంధిత అధికారులు విచారణ జ రిపి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమా దం

రాజస్థాన్‌లోని చురూ జిల్లా పరి ధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో ఆరుగురు ప్రాణాలు కో ల్పోయారు. సాదుల్పూర్ సమీ పంలోని దద్రేవా--తారానగర్ ప్ర ధాన రహదారిపై వేగంగా వచ్చిన కారు ముందు వెళ్తున్న ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో కారు డ్రై వ ర్‌తో పాటు ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెం దినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉం ది. మరో చిన్నారి తీవ్రంగా గా యపడింది. ప్రత్యేక పూజల కోసం కారులో వె ళు ండగా ఈ ప్రమాదం జరిగిన ట్లు సమాచారం. పోలీసులు ప్ర మాద స్థలానికి చేరుకుని గాయ పడిన చిన్నారిని ఆస్పత్రికి తర లించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తర లించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను కత్తితో హత్య చేసిన భర్త

నల్లగొండ జిల్లా మర్రిగూడ మం డలం శివన్నగూడెంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వివా హేతర సంబంధం ఉందనే అను మానంతో భార్య రజిత (37)ను భర్త సుంకరి ఇంద్రయ్య కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సమా చారం. శనివారం ఉ దయం సు మారు 10.30 గంటల సమయం లో ఈ ఘటన జరిగినట్లు తెలు స్తోంది. దంపతులకు ముగ్గురు సంతానం ఉన్నారు. గతంలోనూ భార్యాభర్తల మధ్య ఘర్షణలు జ రిగినట్లు స్థానికులు తెలిపినట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రా మంలో విషాదం నెలకొంది. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. హ త్యకు దారితీసిన పరిస్థితులు, ఘటనకు సంబంధించిన పూర్తి వి వరాలు దర్యాప్తులో వెల్లడికా వా ల్సి ఉంది.

ఫిలిప్పీన్స్‌లో శిక్షణ విమానాలు కూలి నలుగురు పైలట్లు మృతి

ఫిలిప్పీన్స్ వైమానిక దళానికి చెం దిన రెండు ఎస్ఎఫ్-260 శిక్షణ విమానాలు కూలిపోయిన ఘ టనలో నలుగురు పైలట్లు ప్రాణా లు కోల్పోయినట్లు అక్టోబర్ 23, 2026న వెలువడిన సమాచారం పేర్కొంటోంది. ఫెర్నాండో ఎయి ర్‌బేస్ వద్ద శిక్షణ విన్యాసాల స మయంలో స్థానిక కాలమానం ప్ర కారం మధ్యాహ్నం 3.51 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిన ట్లు అధికారులు వెల్లడించినట్లు సమాచారం. విమానాలు కూలిన ఘటనలో ఇతరులకు గాయాలు కాలేదని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కా రణాలు ఇంకా తెలియరాలేదు. సాంకేతిక లోపాలు లేదా ఇతర పరిస్థితులు కారణమా అనే అం శాలపై విచారణ చేపట్టినట్లు స మాచారం. ముందస్తు భద్రతా చ ర్యల్లో భాగంగా ఎస్ఎఫ్-260 ర కం విమానాల రాకపోకలను తా త్కాలికంగా నిలిపివేసినట్లు వై మానిక దళం ప్రకటించినట్లు కథ నాలు వెల్లడించాయి. మృతి చెం దిన పైలట్ల కుటుంబాలకు సంతా పం తెలిపిన వైమానికదళం, ప్ర మాదానికి గల కారణాలను గు ర్తించేందుకు దర్యాప్తు కొనసాగి స్తున్నట్లు పేర్కొన్నట్లు సమాచా రం.



తెలంగాణపై తీవ్ర వాయుగుండం ప్రభావం

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్ష సూచన

ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

ప్రజా దీవెన, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర వాయు గుండం ప్రభావం చూపే అవకాశాలు ఉండటంతో వాతావరణశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వ ర్షా లు కురిసే సూచనలు ఉ న్నాయ ని హెచ్చరించింది. ఈ నేపథ్యం లో ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సూచించింది. భూపాలపల్లి, హన్మకొండ, మహ బూబాబాద్, వరంగల్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చే సింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు వర్షాల ప్రభావం కొనసాగే అవకాశం ఉ న్నట్లు హెచ్చరికలు జారీ అయ్యా యి. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూ చిస్తున్నారు. వర్షాల పరిస్థితిని ఎ ప్పటికప్పుడు గమనిస్తూ అధికా రులు జారీ చేసే సూచనలు పా టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తు న్నారు. వాయుగుండం ప్రభావం తో రాష్ట్రంలో వర్షాలు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉం డటంతో ప్రజలు, రైతులు అప్ర మత్తంగా ఉండాలి.

ప్రశాంతంగా అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్ 2 పరీక్ష



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో శనివా రం నల్గొండ జిల్లా కేంద్రంలోని నే తాజీ నగర్ లో ఉన్న ఎస్పీఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప రీక్ష కేంద్రంలో నిర్వహించిన అసి స్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్ - 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా, 185 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, ఉదయం నిర్వహించిన పరీక్షకు 185 మందికి గాను 122 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం పరీక్షకు 185 మందికి 117 మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లా అధికారుల సమన్వయంతో అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్ -2 పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం పరీక్ష ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీఆర్ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తని ఖీ చేసి పరీక్ష కేంద్రం ఇంచార్జ్, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్ తో అభ్యర్థుల హాజరు ,ఇతర వివరాలను అడిగి తెలుసుకు న్నారు .అనంతరం మాట్లాడు తూ పరీక్ష ప్రశాంతంగా ముగి సిం దని ,ఎలాంటి ఇబ్బందులు లేకుం డా సవ్యంగా జరిగినట్లు తెలిపా రు.

పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో రక్తదాన కార్యక్రమం, రక్తదానం మహాదానం

నల్లగొండజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రజా దీవెన నల్లగొండ క్రైమ్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నల్లగొం డ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో జిల్లా వ్యాప్తంగా రక్తదాన కా ర్యక్రమాలు నిర్వహించగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర క్తదానం అనేది ప్రాణదానంతో స మానమని, అత్యవసర పరిస్థి తుల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమందిని రక్త దానం ద్వారా ప్రాణాలను కాపా డే అవకాశం ఉంటుందని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపుని చ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ప్రధాన ఉ ద్దేశం దే శం కోసం, ప్రజల రక్షణ కోసం త మ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా విధులు నిర్వర్తించి అమ రులైన వారి త్యాగాలు ప్రతి ఒక్క రికీ స్ఫూర్తిదాయకమని అన్నా రు. వారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమం ద్వారా ఆప దలో ఉన్నవారికి ప్రాణదానం చే యడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఒకరు స్వచ్ఛందంగా ఇచ్చే రక్తం ప్రమాదాల్లో గాయపడిన వారికి, శస్త్రచికిత్సలు చేయించుకునే రో గులకు, ప్రసవ సమయంలో అధి క రక్తస్రావంతో బాధపడే మహి ళ లకు, ఇతర అత్యవసర వైద్య చి కిత్సలు పొందుతున్న వారికి ఎం తో ఉపయోగపడుతుందని ఎస్పీ వివరించారు. రక్తానికి ప్రత్యా మ్నాయం లేదని, అవసరమైన సమయంలో సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రా ణాలను కాపాడవచ్చని తెలిపా రు. రక్తదానం చేయడం వల్ల స మాజానికి సేవ చేయడంతో పాటు మానవత్వాన్ని చాటుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొనాలని, రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహ లను తొలగించి మరింత అవగా హన కల్పించాలని ఎస్పీ సూచిం చారు. ఆరోగ్యంగా ఉన్న అర్హులై న వ్యక్తులు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల మరొకరి కుటుంబంలో ఆనందా న్ని నింపడంతో పాటు, ఆ కుటుం బానికి కొత్త ఆశను అందించిన వారమవుతామని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదా నం చేసేందుకు ముందుకు వచ్చి న అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధు లు, ఇతర యువతను ఎస్పీ ప్ర త్యేకంగా అభినందించారు. స మాజ సేవ పట్ల యువత చూ పుతున్న ఆసక్తి అభినందనీయ మని, ఇలాంటి సేవా కార్యక్ర మా లను భవిష్యత్తులోనూ కొనసా గించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రె డ్డి, సీఐలు ఆదిరెడ్డి, నాగరాజు, శ్రీను నాయక్, మంజుల, ఆర్ఐ లు సంతోష్, సూరపు నాయు డు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, అమ్మ ఫౌండేషన్ సభ్యులు, యు వజన సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నా రు.









పోలీస్ అమరవీరుల కుటుంబా లకు ఎల్లవేళలా అండదండ

నల్లగొండ: పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎ ల్లవేళలా అండగా నిలుస్తుందని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. పోలీ సు అమరవీరుల సంస్మరణ వా రోత్సవాల్లో భాగంగా 2 టౌన్ పో లీస్ స్టేషన్ ఏరియాలో శనివారం 1994 సంవత్సరంలో అడవిదే వులపల్లి పోలీస్ స్టేషన్‌లో విధు లు నిర్వహిస్తూ నక్సలైట్ల దాడి లో అమరులైన ఎస్ఐ లక్ష్మయ్య కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ వారి నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, వారికి పోలీసు శా ఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ విధి నిర్వహణలో ప్రజల రక్ష ణ కోసం, సమాజంలో శాంతిభద్ర తల పరిరక్షణ కోసం తమ ప్రాణా లను సైతం లెక్కచేయకుండా పో రాడి అమరులైన పోలీసు వీరుల త్యాగాలు వెలకట్టలేనివని అ న్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తం గా విధి నిర్వహణలో సంఘవిద్రో హ శక్తులతో పోరాడుతూ 15 మంది పోలీసు సిబ్బంది అమ రు లయ్యారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు పో లీసు అధికారులు, సిబ్బంది ప్ర శాంత వాతావరణంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత క ల్పించగలుగుతున్నారని పేర్కొ న్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులు ఏ సమస్య ఎదుర్కొ న్నా పోలీసు శాఖ దృష్టికి తీసు కురావాలని, వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృ షి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెం ట అడిషనల్ ఎస్పీ రమేష్,న ల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బీ సీఐ నాగరాజు, 2 టౌన్ సీఐ ఆది రెడ్డి,అడ్మిన్ ఆర్ఐ సంతోష్, 2 టౌన్ ఎస్. ఐ సైదాబాబు, అమ రవీరుడు ఎస్ఐ లక్ష్మయ్య కు టుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌కు విజయ 'తిలకం'

రెండో టీ20లోనూ టీమిండియా అద్భుత విజయం

న్యూజిలాండ్ 20 ఓవర్లలో 180/5 స్కోరు

గ్లెన్ ఫిలిప్స్ 70, బెవాన్ జాకబ్స్ 58 పరుగులు

అర్ష్‌దీప్ సింగ్ ఖాతాలో రెండు వికెట్లు

లక్ష్య ఛేదనలో భారత టాప్ ఆర్డర్ తడబాటు

చివరి ఓవర్లలో అద్భుతం చేసిన తిలక్ వర్మ, నితీశ్ రెడ్డి



టీమిండియాకు ఓటమి తప్పదనుకున్న వేళ తెలుగు కుర్రాళ్లు అదరగొట్టారు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డితో కలిసి భారత వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుతం చేశాడు. చివరి ఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పి న్యూజిలాండ్‌పై టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్ వేదికగా శనివారం జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు మధ్యలో తడబడినా.. తిలక్, నితీశ్ పోరాటంతో విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఆరంభంలో భారత బౌలర్లు పైచేయి సాధించారు. టిమ్ సీఫెర్ట్ (7), డారిల్ మిచెల్ (6), ఫిన్ అలెన్ (16) త్వరగా వెనుదిరిగారు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు తీయగా.. ప్రిన్స్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. అయితే గ్లెన్ ఫిలిప్స్, బెవాన్ జాకబ్స్ భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. ఫిలిప్స్ 43 బంతుల్లో 70 పరుగులు చేయగా, జాకబ్స్ 46 బంతుల్లో 58 పరుగులతో రాణించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 116 పరుగులు జోడించి న్యూజిలాండ్‌ను పటిష్ఠ స్థితికి చేర్చారు. చివర్లో మైకేల్ బ్రేస్‌వెల్ రెండు బంతుల్లోనే 10 పరుగులు చేయడంతో ఆతిథ్య జట్టు 180 పరుగుల స్కోరు సాధించింది. 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ (14), వైభవ్ సూర్యవంశీ (4) త్వరగా ఔటయ్యారు. అభిషేక్ శర్మ (27), శ్రేయస్ అయ్యర్ (7) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. దీంతో భారత్ పరుగుల కోసం ఇబ్బంది పడింది. కీలక సమయంలో వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్ న్యూజిలాండ్ చేతుల్లోకి వెళ్లినట్లు కనిపించింది. ఆ సమయంలో తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి (26 నాటౌట్) బాధ్యత తీసుకున్నారు. తిలక్ (51 నాటౌట్: 6 ఫోర్లు, 1 సిక్స్) తనదైన శైలిలో బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించగా, నితీశ్ భారీ షాట్లతో అతడికి అండగా నిలిచాడు. చివరి ఓవర్లలో వీరిద్దరి దూకుడుతో భారత్ విజయానికి చేరువైంది. చివరి ఓవర్‌కు ముందు 10 పరుగులు అవసరమైన దశలోనూ ఒత్తిడికి లోనుకాకుండా ఆడిన ఈ జోడీ లక్ష్యాన్ని అందుకుంది.

ఈ విజయంతో భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో 2-0 ఆధిక్యాన్ని అందుకుంది. తొలి మ్యాచ్‌లోనూ న్యూజిలాండ్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా, రెండో మ్యాచ్‌లోనూ ఒత్తిడిని తట్టుకుని గెలవడం విశేషం. కీలక సమయంలో తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ చూపిన పోరాటం, నితీశ్ రెడ్డి ఇచ్చిన సహకారం భారత విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి.



"నువ్వుంటే చాలు గెలుస్తాం"

కోచ్‌ల నమ్మకాన్ని నిలబెట్టిన తిలక్ వర్మ

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. ఓటమి అంచున నిలిచిన జట్టును యువ సంచలనం తిలక్ వర్మ తన అద్భుత బ్యాటింగ్‌తో గెలిపించాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హేగ్లీ ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, 181 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ చివరి ఓవర్‌లో విజయాన్ని అందుకుంది. కేవలం 26 బంతుల్లో అజేయంగా 51 పరుగులు చేసిన తిలక్ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ మాట్లాడుతూ, తన అద్భుత ఇన్నింగ్స్ వెనుక ఉన్న స్ఫూర్తిని వెల్లడించాడు. "ఈ రోజు ఆటకు ముందు, నేను కోచ్ గౌతమ్ గంభీర్ సర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సర్‌తో మాట్లాడాను. వారు నాతో ఒక్కటే చెప్పారు, 'మేమంతా నిన్ను నమ్ముతున్నాం, యావత్ భారత్ నిన్ను నమ్ముతోంది. నువ్వు ఆఖరి వరకు క్రీజులో ఉంటే, కచ్చితంగా మ్యాచ్ గెలిపిస్తావు' అని. వారి మాటలే నా మదిలో మెదిలాయి. అందుకే ఆటను వీలైనంత ముందుకు తీసుకెళ్లాలనుకున్నాను" అని తిలక్ వివరించాడు. ఒక దశలో 10.5 ఓవర్లకు 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి భారత్ తీవ్ర కష్టాల్లో పడింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, ముందుగా నమన్ ధీర్ (17 బంతుల్లో 31)తో కలిసి ఆరో వికెట్‌కు 42 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. నమన్ ఔటైన తర్వాత, మరో తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 26 నాటౌట్) క్రీజులోకి వచ్చాడు. ఇద్దరు తెలుగు ఆటగాళ్లు కలిసి కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఓటమి ఖాయమనుకున్న దశ నుంచి అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ కలిసి అజేయంగా 69 పరుగులు జోడించి, మరో బంతి మిగిలి ఉండగానే భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ తర్వాత "నితీశ్ రెడ్డి, నేను.. కలిసి మ్యాచ్‌ను ముగించడం చాలా ఆనందంగా ఉంది" అని తిలక్ చెప్పడం విశేషం.

నాలుగేళ్ల తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ

సక్సెస్ సీక్రెట్ చెప్పిన భువీ

టీమిండియా సీనియర్ పేస్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ భారత జట్టులోకి పునరాగమనం చేశాడు. ఈ సందర్భంగా తనపై తనకు ఎలాంటి అంచనాలు లేవని (కోయీ ఎక్స్‌పెక్టేషన్ నహీ హై ముఝే ఖుద్ సే) ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌కు ఎంపికైన అతను.. ఈ పునరాగమనంపై తన మనసులోని మాటను పంచుకున్నాడు. బీసీసీఐ విడుదల చేసిన ఒక వీడియోలో భువనేశ్వర్ మాట్లాడుతూ.. "మళ్లీ దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. దేశం తరఫున ఆడటం కంటే గొప్ప గర్వకారణం మరొకటి ఉండదు. నేను మళ్లీ ఆ అవకాశాన్ని పొందాను. ప్రస్తుతం నా ఆలోచనా విధానం చాలా సింపుల్‌గా ఉంది. నాపై నాకు ఎలాంటి అంచనాలు లేవు. గత మూడు, నాలుగేళ్లుగా ఇదే పద్ధతి నాకు విజయాలను అందిస్తోంది" అని తెలిపాడు. ప్రస్తుతం 36 ఏళ్ల వయసున్న భువనేశ్వర్ కుమార్, ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున గత రెండు సీజన్లలో ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్ వల్లే మళ్లీ జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆర్‌సీబీ వరుసగా రెండుసార్లు టైటిల్ గెలవడంలో అతని బౌలింగ్ కీలక పాత్ర పోషించింది. తాను జట్టులో లేనప్పుడు భారత జెర్సీ కోసం వెంటపడలేదని, ఎప్పుడూ వర్తమానంలో ఉండటంపైనే దృష్టి పెట్టానని భువనేశ్వర్ వివరించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో భువనేశ్వర్ భారత బౌలింగ్ దళానికి నాయకత్వం వహించాడు. అయితే, ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి 49 పరుగులు ఇచ్చినా, వికెట్ తీయలేకపోయాడు. అయినప్పటికీ, తన అనుభవంతో రాబోయే మ్యాచ్‌లలో సత్తా చాటాలని అతను భావిస్తున్నాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హ్యాగ్లీ ఓవల్ వేదికగా జరగనున్న రెండో టీ20లోనూ అతను బరిలోకి దిగే అవకాశం ఉంది.



అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డ్

భువనేశ్వర్‌ను అధిగమించిన యువ పేసర్!

భారత యువ ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరిట ఉన్న రికార్డును అతను అధిగమించాడు. న్యూజిలాండ్‌తో శనివారం హేగ్లీ ఓవల్ మైదానంలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 33 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు తీశాడు. దీంతో 2026 క్యాలెండర్ సంవత్సరంలో అతని వికెట్ల సంఖ్య 38కి చేరింది. ఇంతకుముందు ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్ పేరిట ఉండేది. భువనేశ్వర్ 2022 సీజన్ లో 37 వికెట్లు తీశాడు. విశేషమేమిటంటే, భువీ 31 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, అర్ష్‌దీప్ కేవలం 26 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును దాటడం అతని నిలకడకు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో తొలుత టిమ్ సీఫర్ట్‌ను ఔట్ చేసి న్యూజిలాండ్‌కు తొలి దెబ్బతీసిన అర్ష్‌దీప్, ఆ తర్వాత ప్రమాదకరంగా మారుతున్న గ్లెన్ ఫిలిప్స్ (70) వికెట్‌ను కూడా పడగొట్టి రికార్డును సొంతం చేసుకున్నాడు. ఒక దశలో 41 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కివీస్‌ను, గ్లెన్ ఫిలిప్స్, బెవాన్ జాకబ్స్ (58) నాలుగో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకున్నారు. దీంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులు చేయగలిగింది. ఈ ప్రదర్శనతో, ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 వికెట్లు తీసిన ప్రపంచ బౌలర్ల జాబితాలో అర్ష్‌దీప్ మూడో స్థానానికి చేరాడు. ఐర్లాండ్‌కు చెందిన జాష్ లిటిల్ (39 వికెట్లు, 2022), శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ (38 వికెట్లు, 2024) అతని కంటే ముందున్నారు.

ఆటగాడిగా వచ్చి.. ఇప్పుడు కోచ్‌గా

ముంబై ఇండియన్స్ పగ్గాలు పొలార్డ్ చేతికి

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌తో ఆటగాడిగా ఎన్నో విజయాల్లో భాగమైన వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్.. ఇప్పుడు అదే జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ముంబై ఇండియన్స్ యాజమాన్యం శనివారం ఈ విషయాన్ని ప్రకటించింది. ఆటగాడిగా, బ్యాటింగ్ కోచ్‌గా జట్టుతో అనుబంధం కొనసాగించిన పొలార్డ్‌కు ఇప్పుడు మొత్తం జట్టును నడిపించే బాధ్యతలు అప్పగించింది. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన అతడు.. ఇకపై కోచ్‌గా తన అనుభవాన్ని ఉపయోగించనున్నాడు.

16 ఏళ్లుగా మా కుంటుంబంలో భాగం: నీతా అంబానీ

పొలార్డ్ నియామకంపై ముంబై ఇండియన్స్ సహ యజమాని నీతా అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. "పొలార్డ్ 22 ఏళ్ల యువకుడిగా ముంబై ఇండియన్స్‌లో చేరాడు. గత 16 ఏళ్లుగా మా కుటుంబంలో భాగమయ్యాడు. ఆటగాడిగా ఎన్నో మరపురాని క్షణాలను అందించాడు. కోచ్‌గా తన అనుభవాన్ని, ఆటపై ఆసక్తిని, లోతైన అవగాహనను జట్టుతో పంచుకున్నాడు. ఇప్పుడు ప్రధాన కోచ్‌గా కొత్త బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ముంబై జెర్సీ ధరించడం, ఆ జట్టు తరఫున ఆడటంలో ఉండే బాధ్యతలు పొలార్డ్‌కు బాగా తెలుసని నీతా అంబానీ అన్నారు. కొత్త పాత్రలోనూ అదే నిబద్ధత, విశ్వాసం, పట్టుదలతో పనిచేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. జట్టును తదుపరి దశకు నడిపించే క్రమంలో అతడికి శుభాకాంక్షలు తెలిపారు.

జట్టుపై పూర్తి అవగాహన

టీ20 క్రికెట్‌లో వచ్చిన మార్పులను దగ్గరగా చూసిన పొలార్డ్‌కు ఆటలోని కొత్త వ్యూహాలు, పోటీ తీవ్రతపై మంచి అవగాహన ఉంది. ముంబై ఇండియన్స్ ఆటగాడిగా, ఆ తర్వాత బ్యాటింగ్ కోచ్‌గా పనిచేయడం అతడికి ప్రత్యేక అనుభవాన్ని ఇచ్చింది. జట్టు సంస్కృతి, ఆటగాళ్ల సామర్థ్యాలు, అత్యున్నత స్థాయిలో పోటీపడేందుకు అవసరమైన అంశాలపై అతడికి స్పష్టమైన అవగాహన ఉందని ఫ్రాంచైజీ పేర్కొంది. జట్టు విజయాల పరంపరను కొనసాగించడంతో పాటు యువ ప్రతిభను తీర్చిదిద్దడంలో అతడి నాయకత్వం ఉపయోగపడుతుం దని తెలిపింది.

మరిన్ని విజయాలు అందించేందుకు కృషి చేస్తా: పొలార్డ్

ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని పొలార్డ్ తెలిపాడు. "ముంబై ఇండియన్స్ నా జీవితంలో, క్రికెట్ కెరీర్‌లో ఎంతో ముఖ్యమైన భాగం. ఈ జట్టు, ఆటగాళ్లు, అభిమానులతో నాకున్న అనుబంధం ప్రత్యేకం. ఆటగాడిగా, ఆ తర్వాత కోచ్‌గా ఈ ప్రయాణంలో భాగమయ్యాను. ముంబై ఇండియన్స్ దేనికి ప్రతీకో, ఆ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించడంలో ఉండే బాధ్యత ఏంటో నాకు తెలుసు" అని పేర్కొన్నాడు. తనపై నమ్మకం ఉంచిన నీతా అంబానీ, ఆకాశ్ అంబానీ, ముంబై ఇండియన్స్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపాడు. ఆటగాళ్లు, సహాయక సిబ్బందితో కలిసి పనిచేస్తూ జట్టు వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తానన్నాడు. ప్రతిభావంతులైన ఆటగాళ్లను మరింత మెరుగుపరచడంతో పాటు అభిమానులు సంబరాలు చేసుకునేలా మరిన్ని విజయాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పాడు.



జయవర్ధనే తర్వాత కీలక బాధ్యతలు

ముంబై ఇండియన్స్ గతంలో మహేల జయవర్ధనే ఆధ్వర్యంలో మూడు ఐపీఎల్ టైటిళ్లు సాధించింది. రెండు విడతల్లో ప్రధాన కోచ్‌గా పనిచేసిన ఆయనతో జట్టు అనుబంధం ఇటీవల ముగిసింది. ఈ నేపథ్యంలో పొలార్డ్‌కు ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముంబై ఇండియన్స్ 2013, 2015, 2017, 2019, 2020లో ఐపీఎల్ విజేతగా నిలిచింది. ఆ విజయాల్లో ఆటగాడిగా భాగమైన పొలార్డ్.. ఇప్పుడు కోచ్‌గా జట్టును మరో విజయాల బాటలో నడిపించాల్సి ఉంది. జట్టు సంప్రదాయాన్ని కొనసాగించడం, కొత్త ప్రతిభను ప్రోత్సహించడం, మైదానంలోనే కాకుండా బయటా అత్యుత్తమ ప్రమాణాలను అందుకోవడం తన నాయకత్వంలో ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయని ఫ్రాంచైజీ వెల్లడించింది.



కాజల్ ఫ్యాన్స్‌కి షాక్?

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోనన ప్రతిష్ఠాత్మక -రామాయణం- ప్రాజెక్ట్‌లో చందమామ కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటిస్తోందనే వార్త తొలి నుంచి ఆసక్తిని రేకెత్తిస్తుంది. అయితే ఇటీవల వెలువడుతున్న ప్రమోషనల్ కంటెంట్‌లో కాజల్ ఎక్కడా? కనిపించకపోవడంతో ఆమె పాత్రను తొలగించారా లేదా తగ్గించారా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ ఒక స్టార్ నటిని సినిమాలోకి తీసుకోవడం వెనుక ఉన్న అసలు వ్యూహం స్క్రీన్ టైమ్ మాత్రమే కాదని.. కథలో ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యమే కీలకమని గుర్తించాల్సిన అవసరం ఉంది.

ఇతిహాస ఆధారిత సినిమాల్లో ప్రధాన పాత్రలతో పాటు సహాయ పాత్రల నిర్మాణంలో వైవిధ్యమైన శైలి కనిపిస్తుంది. సాధారణ వాణిజ్య చిత్రాల్లో పెద్ద నటి నటిస్తుందంటే ఆమెకు ఎక్కువ సన్నివేశాలు.. పాటలు ఉంటాయని ఆశిస్తారు. కానీ రామాయణం వంటి పౌరాణిక కథల్లో ప్రతి పాత్రకు దానికి కేటాయించిన నిర్దిష్ట సమయమే ఉంటుంది. రావణాసురుడి భార్యగా మండోదరి పాత్రకు కథాగమనంలో ప్రాముఖ్యత ఉంది. లంకలో పరిణామాలు, రావణుడి నిర్ణయాలు, సీతాపహరణం తర్వాత జరిగే అంతర్గత మథనాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన పాత్ర అది. మొదటి భాగంలో ఈ పాత్రకు ఎంత సమయం దక్కిందనే దానికంటే? లంక నేపథ్యాన్ని, రావణుడి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించడంలో ఆమె పాత్ర ఎలాంటి ఇంపాక్ట్ చూపించిందనేదే ముఖ్యం.


ఇక ప్రమోషన్లలో నటుడు కనిపించకపోవడాన్ని బట్టి ఆ పాత్ర తీసివేశారనో? ప్రాధాన్యం తగ్గించారనో? నిర్ధారించడం తొందరపాటే అవుతుంది. మేకర్స్ అనుసరించే ప్రచార వ్యూహాల్లో కొన్ని పాత్రలను సస్పెన్స్‌గా ఉంచడం ఒక భాగం. కథలో కీలక మలుపులను .. పాత్రల రూపకల్పనను ముందే బహిర్గతం చేయకుండా సీక్రెట్‌గా ఉంచేందుకు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. గతంలో లారా దత్తా .. ఇతర నటీనటుల విషయంలో జరిగిన ప్రచారంతో పోల్చి చూస్తూ కాజల్ పాత్రపై నిర్ణయానికి రావడం సరికాదు. చిత్రబృందం అధికారికంగా వెల్లడించే వరకు ఊహాగానాలకు బదులు నిర్మాణ వ్యూహంగా చూడటం సరైన పద్ధతి.



ప్రభాస్ ఫ్యాన్స్ హ్యాపీ..

నిన్న రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన నటిస్తున్న భారీ చిత్రం 'ఫౌజి' నుంచి ఒక గ్లింప్స్ రిలీజైంది. ఇందులో ప్రభాస్ పోషిస్తున్న పాత్ర గురించి ఇంట్రో ఇస్తూ వీడియో రిలీజ్ చేసింది టీం. ఇందులో ప్రభాస్ పాత్రకు ఇచ్చిన హైప్, చివర్లో ప్రభాస్‌ను ఊర మాస్ అవతారంలో చూపించడం అభిమానులను ఆకట్టుకుంది. అభిమానులు తమ హీరోకు ఏ రేంజ్ ఎలివేషన్ ఆశిస్తారో అలాంటి ఎలివేషనే దక్కింది ఇందులో. సుభాష్ చంద్రబోస్ అంతటివాడు.. అడాల్ఫ్ హిట్లర్ లాంటి వాడి దగ్గర ఫౌజి గురించి ఎలివేషన్ ఇవ్వడం అంటే మాటలు కాదు. దీన్ని బట్టే సినిమాలో హీరో క్యారెక్టర్ రేంజ్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కథా నేపథ్యం, ప్రభాస్ పాత్ర విషయంలో అభిమానులు ఫుల్ ఖుషీ అయిపోయారు. చివర్లో భారీ మెషీన్ గన్ ఆపరేట్ చేస్తూ ప్రభాస్‌ను చూపించడంతో గూస్ బంప్స్ వచ్చాయి. మొత్తంగా ప్రభాస్ అభిమానులైతే టీజర్ చూసి ఫుల్ ఖుషీ అయిపోయారు. కానీ ఈ చిత్ర దర్శకుడు హను రాఘవపూడి అభిమానులు మాత్రం 'ఫౌజి' టీజర్ చూసి ఒకింత నిరాశను వ్యక్తం చేస్తున్నారు. అతను టీజర్లో తన మార్కు చూపించలేదన్నది వారి అభిప్రాయం. 'సీతారామం'తో అతను సెట్ చేసిన స్టాండర్డ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రభాస్ అంటే కొంచెం మాస్ టచ్ ఇవ్వాల్సిందే కానీ.. కథను, పాత్రలను ప్రెజెంట్ చేసే తీరులో హను తన క్లాస్ చూపించాలని అభిమానులు కోరుకుంటారు. కానీ నిన్నటి గ్లింప్స్‌లో హిట్లర్, బోస్ మధ్య వచ్చే కాన్వర్జేషన్ చూస్తే సగటు మాస్ సినిమాలో హీరో గురించి విలన్ దగ్గర పక్కనుండే వాళ్లు ఇచ్చే బిల్డప్ తరహాలో కనిపించింది. బోస్ అంటే ఒక ఐకానిక్ క్యారెక్టర్. అలాంటి వ్యక్తి ఫౌజి గురించి అలా ఊగిపోతూ ఎలివేషన్ ఇవ్వడం అంటూ టూమచ్ సినిమాటిక్ లిబర్టీ తీసుకోవడమే అని.. ఒక స్పై గురించి హిట్లర్ దగ్గర బోస్ అలా చెప్పడం అతిగా అనిపిస్తోందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. హను ఇలా మాస్ మోజులో పడి పాత్రల ఔచిత్యాన్ని దెబ్బ తీసేశాడని.. ఈ సన్నివేశాన్ని తన స్టయిల్లో కొంచెం సెన్సిబుల్‌గా తీయాల్సిందని అంటున్నారు. కథలో బలం ఉంటే ఎలివేషన్ ఆటోమేటిగ్గా పండుతుందని.. ఇలా ఓవర్ ద టాప్ స్టయిల్లో సన్నివేశాలను ప్రెజెంట్ చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా మాత్రం కొంచెం బ్యాలెన్స్‌గా ఉండేలా చూసుకుంటే బెటర్ అని హనుకు సలహా ఇస్తున్నారు తన ఫ్యాన్స్.

స్టార్ హీరోయిన్లు తప్ప మిగిలిన వారికి భద్రత ఏది?



పరిశ్రమలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. కమర్షియల్ సినిమాలతో పాటు కాన్సెప్ట్ ఓరియంటెడ్ చిత్రాలు, ఓటీటీ ప్రాజెక్టులతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన భామ తాజాగా బాలీవుడ్ పరిశ్రమలో మహిళల స్థితిగతులు.. అవకాశాల విషయంలో సాగుతున్న వివక్షపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ ఉన్న కొద్దిమంది తప్ప మిగిలిన నటీనటులకు ఎలాంటి భద్రత .. స్థిరత్వం లేదని చేసిన వ్యాఖ్యలు బాలీవుడ్‌తో పాటు దక్షిణాది చిత్రసీమలోనూ చర్చనీయాంశంగా మారాయి. సినిమా పరిశ్రమలో మహిళా నటులకు ఉన్న పరిస్థితులపై మాట్లాడిన రాధికా ఆప్టే అక్కడ కేవలం అగ్ర నటీమణులకు మాత్రమే ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. -బాలీవుడ్‌లో అలియా భట్, దీపికా పదుకొణె వంటి కొద్దిమంది టాప్ హీరోయిన్లు మాత్రమే సురక్షితమైన స్థానంలో ఉన్నారు. వారు ఎలాంటి సినిమా ఎంచుకున్నా? వారి కెరీర్‌కు .. మార్కెట్‌కు వచ్చే ముప్పేమీ ఉండదు. వారి ఇమేజ్.. వ్యాపార కోణం వారిని సురక్షితంగా ఉంచుతాయి- అని రాధిక అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. అగ్ర నటీమణుల మినహా మిగిలిన ప్రతిభావంతులైన నటీనటులకు ఇండస్ట్రీలో ఎలాంటి భద్రత లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి ప్రతిభ ఉన్నా? సోషల్ మీడియా ఫాలోయింగ్ .. బాక్సాఫీస్ లెక్కల ఆధారంగానే అవకాశాలు నిర్ణయించబడుతున్నాయని ఆరోపించారు. నిర్మాతలు .. దర్శకులు కేవలం వ్యాపార కోణంలోనే ఆలోచిస్తున్నారని.. నటనకు ప్రాధాన్యత ఇచ్చే కథలు వచ్చినా? వాటికి సరైన బడ్జెట్ లేదా ప్రమోషన్ లభించడం లేదని రాధిక ఆవేదన చెందారు.

అదంతా అబద్ధం... తమన్నా భలే చెప్పిందే!

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. ఆఫర్లు రాని సమయంలో కృంగిపోకుండా, వరుసగా ఆఫర్లు వస్తున్న సమయంలో చిన్న సినిమాలను వదిలేయకుండా కెరీర్‌ను బ్యాలన్స్ చేస్తూ వచ్చింది కనుకే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఇరవై ఏళ్ల తర్వాత కూడా తమన్నా బిజీగా ఉందనే విషయాన్ని ఈ తరం నటీనటులు అర్థం చేసుకోవాలి. వరుస ఫ్లాప్స్ పడ్డప్పుడు కేవలం హీరోయిన్‌గానే సినిమాలు చేస్తానంటూ భీష్మించుకు కూర్చోలేదు, ఐటెం సాంగ్స్ నుంచి మొదలుకుని మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లను సైతం తమన్నా చేయడం వల్లే ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతుంది అనడంలో సందేహం లేదు. పెద్దగా బ్యాక్ గ్రౌండ్ లేకుండా, తన కెరీర్‌ను తానే బిల్డ్ చేసుకున్న తమన్నాను చూసి చాలా మంది చాలా విషయాలు నేర్చుకోవాలని, ముఖ్యంగా ఈతరం హీరోయిన్స్ తమన్నాను ఆదర్శంగా తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తమన్నా ఇటీవలే ది వ్యాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చినా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ మౌత్ టాక్ రావడంతో డీసెంట్ వసూళ్లు రాబట్టి హిట్ జాబితాలో చేరిందని బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం తమన్నా చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈ ఏడాదిలో తమన్నా నటించిన సినిమాలు మంచి స్పందన దక్కించుకున్న నేపథ్యంలో వచ్చే ఏడాది వచ్చే ఆమె సినిమాలకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది పాజిటివ్ హోప్ తో ప్రారంభించే తమన్నా ఇటీవల ఒక చిట్ చాట్ లో చెప్పిన విషయంను జీవిత సత్యం అంటూ చాలా మంది సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇలాంటివి కొద్ది మంది మాత్రమే, అది కూడా గొప్ప వ్యక్తిత్వం, లోతుగా ఆలోచించే వారు మాత్రమే చెప్పగలరు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇంతకు తమన్నా ఏమన్నదంటే... మంచి అవకాశాల కోసం, సరైన అవకాశాల కోసం ఎదురు చూడటం వల్ల విజయం దక్కదు, కొత్త విషయాలను నేర్చుకోలేము. అత్యుత్తమ అవకాశం కోసం ఎదురు చూడటం అనేది పెద్ద అబద్ధం. అలా ఎదురు చూడటం వల్ల సమయం వృథా అవుతుంది తప్ప విజయాలు దక్కవు. నేను కెరీర్ ఆరంభంలో గొప్ప నటిని కాదు, గొప్ప డాన్సర్‌ను అసలే కాదు. పుట్టుకతో గొప్ప వ్యాపారవేత్తను కూడా కాదు. జీవితంలో మనం మన పని చేసుకుంటూ వెళుతున్న సమయంలో తప్పకుండా మంచి అవకాశాలు వస్తాయి, తద్వారా చాలా విషయాలు నేర్చుకుంటాం, అంతే కాకుండా గొప్ప విజయాలు నమోదు అవుతాయని తమన్నా చెప్పుకొచ్చింది. మనం చేసే పనితో అనుభవం దక్కుతుంది, ఆ అనుభవం చాలా విషయాలను నేర్పిస్తుంది. అంతే తప్ప అవకాశాల కోసం ఎదురు చూడటం వల్ల ఏం నేర్చుకోలేమని తమన్నా పేర్కొంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA